# జైలు నుంచి మెడికో ప్రీతి కేసులో నిందితుడు సైఫ్ విడుదల



**ఖమ్మం, ఏప్రిల్ 20(మనం న్యూస్) :** మెడికో ప్రీతి మృతి కేసులో నిందితుడు సైఫ్ గురువారం సాయంత్రం ఖమ్మం దానవాయిగూడెం జిల్లా జైలు నుంచి విడుదలయ్యారు. ఆయన కు బుధవారం షరతులతో కూడిన బెయిల్ ను వరంగల్ కోర్టు లో మంజూరైంది. రూ.10 వేల బాండ్, ఇద్దరి పూచీకత్తుపై బెయిల్ ఇచ్చింది. ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు విచారణ అధికారి ఎదుట హాజరుకావాలని కోర్టు షరతు విధించింది. బుధవారం బెయిల్ పత్రాలు సరిగా సమర్పించక పోవడంతో జైలు అధికారులు విడుదల చేయలేదు. మళ్ళీ రిమాండ్ కోసం గురువారం ఉదయం వరంగల్ న్యాయ స్థానానికి తీసుకెళ్లారు. బెయిల్ పత్రాలు కరెక్టుగా సమర్పించడంతో వరంగల్ నుంచి ఖమ్మం జైలుకు తీసుకొచ్చి అనంతరం విడుదల చేశారు. సైఫ్ వెంట కుటుంబ సభ్యులు ఉన్నారు.




# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

శుక్రవారం | 21 | ఏప్రిల్ | 2023 | పేజీలు : 14


# 24న నిరుద్యోగ నిరసన దీక్ష



- టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి రాక
- రాష్ట్రంలో ఉద్యోగ అమ్మకాలు
- లీకేజీలతో తప్పుదోవ పట్టిస్తున్నారు
- కేంద్రం ఇస్తానన్న రెండు కోట్ల ఉద్యోగాలేవి
- కాంగ్రెస్ తోనే నిరుద్యోగులకు న్యాయం
- మీడియా సమావేశంలో మాజీ మంత్రి సంబాని

వివరాలు 2లో..



# సర్వమత సామరస్యం ప్రభుత్వ అభిమతం



## హోం మంత్రి మహమూద్ ఆలీ, రవాణా శాఖా మంత్రి పువ్వాడ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

**ఖమ్మం, ఏప్రిల్ 20(మనం బ్యూరో):** తెలంగాణ ప్రభుత్వం సర్వమత సామరస్యాన్ని పాటిస్తున్నదని రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ లు అన్నారు. రంజాన్ సందర్భంగా ప్రభుత్వం తరపున స్థానిక సీక్వెల్ రిసార్ట్స్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సర్వమత సామరస్యాన్ని తెలంగాణ చాటిందని, ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తున్నారన్నారు. తెలంగాణ వచ్చాక ప్రభుత్వమే ప్రజల పండుగలు నిర్వహించే గొప్ప సంస్కృతిని కేసీఆర్ మొదలుపెట్టారన్నారు. ముస్లింల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నదన్నారు. ప్రభుత్వం ఎనిమిదేళ్లలో వేల కోట్ల ఖర్చు చేసిందన్నారు. రంజాన్ వేడుకలను అధికారికంగా నిర్వహిస్తూ, ప్రతి ఏటా రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ముస్లింలకు దుస్తులను, రంజాన్ కానుకలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పేదింటి ముస్లిం మహిళల వివాహం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1,00,116 సహాయం షాదీ ముబారక్ పథకం ద్వారా అందజేస్తున్నదన్నారు. ముస్లింలకు ఉన్నత విద్య అందించాలని ప్రభుత్వం మైనారిటీ గురుకులాలు ఏర్పాటు చేసిందన్నారు. ఇతర సంక్షేమ పథకాలోను ముస్లింలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. హైదరాబాద్లోని అంతర్జాతీయ ప్రమాణాలతో ఇస్లామిక్ సెంటర్ కమ్ కన్వెన్షన్ హాల్ నిర్మాణానికి కోకాపేటలో 10 ఎకరాల స్థలాన్ని కేటాయించి భవన నిర్మాణానికి రూ. 40కోట్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణ వర్ఫ్ బోర్డు సంస్థలో నిర్మాణాలు, మరమ్మతుల కోసం రూ. 53 కోట్ల గ్రాంట్గా రాష్ట్ర ప్రభుత్వం అందించిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ 2లో...

# రెవిన్యూ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి : కలెక్టర్ గౌతమ్



**ఖమ్మం, ఏప్రిల్ 20 (మనం బ్యూరో) :** రెవిన్యూ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్ ఐడిఓసి లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని తహాశీల్దార్లతో టీఎం-33, జిఎల్ఎం సక్సేషన్, జీవో 58, 59, బల్క్ సమస్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెవిన్యూ సంబంధ దరఖాస్తులపై వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. టీఎం-33కు సంబంధించి 2022 సంవత్సరం వరకు వచ్చిన దరఖాస్తులలో పెండింగ్ వున్న వాటిని వచ్చే వారం లోగా పరిష్కరించాలన్నారు. జిఎల్ఎం సక్సేషన్ కు దరఖాస్తుల ఫైళ్లు వెంటనే సమర్పించాలన్నారు. జీవో 58 అమలులో భాగంగా ఇప్పటి వరకు 3,500 పట్టాల 2లో...

# గ్రామాలలో ప్రగతి సాధనకు కృషి చేయాలి

– కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి..



వివరాలు 2లో..

# 24న నిరుద్యోగుల నిరసన దీక్ష

**ఖమ్మం, ఏప్రిల్ 20 (మనం బ్యూరో) :** ఈ నెల 24న ఖమ్మం పట్టణంలో నిరుద్యోగ నిరసన దీక్ష జరుగనుందని, దీనికి టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి హాజరు కానున్నారని టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి వర్యులు సంబాని చంద్ర శేఖర్ పేర్కొన్నారు. ఖమ్మంలోని కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంభాని మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దొందూ దొందే అని ఆరోపించారు. రాష్ట్రంలో ఉద్యోగ నియామకాలకు బదులు ఉద్యోగ అమ్మకాలు జరుగుతున్నాయని విమర్శించారు. దీన్ని లీకేజీల పేరుతో ప్రజలను మభ్య పెడుతున్నారని అన్నారు. నీళ్లు నిధులు నియామకాలు అనేవి తెలంగాణ ప్రజల ప్రధాన మైన ఆకాంక్ష అని వాటిపై రాష్ట్ర ప్రభుత్వం నీళ్ళు చల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో మోడీ అధికారంలోకి రాగానే ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఇప్పుడు ప్రభుత్వ రంగ సంస్థలను తన బినామీల అమ్మే పనిలో నిమగ్నమయ్యారని ఆరోపించారు. ఈ ఏనిమిది ఏండ్ల కాలంలో ప్రజా సంక్షేమానికి ఇద్దరూ చేసింది ఏమీ లేదని అభిప్రాయపడ్డారు. దేశ ఐక్యతకు రాహుల్ గాంధీ ఎంతో కష్ట పడుతుంటే ఆయనకు పెరుగుతున్న ఆదరణ బీజేపి కి మింగుడు పడటం లేదని ఎద్దేవ చేశారు. ప్రజా ఆస్తులను దోస్తులకు ముట్ట జెప్పుతున్నవా మోడీ అని ప్రశ్నించి నందుకు రాహుల్ పార్లమెంట్ కు అనార్హుడుగా మిగిలి పోయాడని అన్నారు. అయినా కాంగ్రెస్ ప్రశ్నించడం మానదని అన్నారు. దేశంలో రాష్ట్రంలో నిరుద్యోగులకు న్యాయం కోసం ఈ నెల 24న ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో భారీ నిరుద్యోగ నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమనికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పాల్గొనున్నట్టు ఆయన తెలిపారు.అనంతరం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ప్రజా గొంతుక అని అన్నారు.ప్రజా సమస్యలపై రెండు ప్రభుత్వాలపై గట్టి పోరాటం చేసేది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.రైతు సమస్యలు, నిరుద్యోగ సమస్యలపై కాంగ్రెస్ ఎప్పుడూ ముందు ఉండి పోరాడుతుందని అన్నారు. అందులో భాగంగానే 24 న ఖమ్మం పట్టణంలో నిరుద్యోగుల కోసం నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ అభిమానులు , కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. పీసీసీ సభ్యులు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఇచ్చిన హత్ సే హత్ యాత్ర స్ఫూర్తితో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చోట్ల హత్ సే హత్ యాత్ర లు కాంగ్రెస్ నిర్వహిస్తోందని అన్నారు. ఈ యాత్రలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించడం జరుగుతుంది అని అన్నారు. టీపీసీసీ ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ పదో తరగతి పరీక్ష నుండి టీఎస్పీఎస్సీ పరీక్షల వరకూ అమ్ముకుంటున్నారని ఆరోపించారు. ఇంటికో ఉద్యోగం ఇస్తానని మాయమాటలు చెప్పిన కేసీఆర్ ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగాలను అమ్మే స్థాయికి చేరుకున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ని నిరసిస్తూ నిర్వహించనున్న నిరుధ్యోగ నిరసన దీక్ష ను విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు, నిరుద్యోగుల అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు,బైరు మనోహర్ రెడ్డి,మాలోత్ రాందాస్ నాయక్,నగర కార్యనిర్వాహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి,జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు కొత్తా సీతారాములు,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్,జిల్లా జెడ్పీటీసీల సంఘ అధ్యక్షులు బెల్లం శ్రీనివాసరావు, జిల్లా మైనారిటి అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య,జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్,కార్పొరేటర్లు లకావత్ సైదులు నాయక్,దుద్ధుకూరి వెంకటేశ్వర్లు,మాజీ కార్పొరేటర్ గంగాధర్ తిలక్,పల్లెబోయిన చంద్రం,మిక్కిలినేని నరేందర్,ఖమ్మం నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవి కుమార్,తాల్లూరి హనుమంత రావు,కొట్టెముక్కల నాగేశ్వరావు,కొండ్రు కిరణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాలలో ప్రగతి సాధనకు కృషి చేయాలి

## – కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 20 (మనం ప్రతినిధి) :** గ్రామాలలో అద్భుతమైన ప్రగతి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు . గురువారం ఐడిఓసి సమావేశపు హాలులో పట్టణ ప్రగతి కార్యక్రమాలపై డిఆర్డిఓ , జడ్పి సిఈఓ , డిపిఓ , యంపడిఓలు , యంపిఓలు , ఏపిఓలతో సమీక్షా సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ నిధులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు . పల్లెల్లో స్వచ్ఛత , పరిశుభ్రత , పచ్చదనం , సీజనల్ వ్యాధులు నియంత్రణ చర్యలతో మెరుగైన ఫలితాలు సాధించాలని ఆయన పేర్కొన్నారు . స్వచ్ఛభారత్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై సిబ్బందికి సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని చెప్పారు . స్వచ్ఛభారత్ కార్యక్రమాలు అమలుపై కార్యదర్శులకు వర్కుషాపు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు . గ్రామ పంచాయతీకి ఎన్ని కమ్యూనిటి ఇంకుడు గుంతలు అవసరమో సమగ్ర కార్యాచరణ నివేదికలతో కార్యదర్శులు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని యంపిడిఓలను ఆదేశించారు . స్వచ్ఛభారత్ కార్యక్రమాలను యజ్ఞంలా చేపట్టేందుకు 100 రోజుల కార్యాచరణ తయారు చేయాలని చెప్పారు . ఓడిఎఫ్ ప్లస్ , ప్లస్ పంచాయతీలను తయారు చేసేందుకు 300 గ్రామ పంచాయతీలలో ఇంటింటి సర్వే చేపట్టనున్నట్లు చెప్పారు . సర్వే ప్రక్రియ నిర్వహణకు టీములు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు . రెండు వారాల్లో ఇంటింటి సర్వే నిర్వహించి నివేదికలు అందచేయాలని చెప్పారు . గ్రామాల్లో మురుగునీటి నిల్వలు లేకుండా చేసేందుకు ప్రతి 15 ఇళ్లకు ఒక కమ్యూనిటి ఇంకుడు గుంత నిర్మించు విధంగ చర్యలు చేపట్టాలని చెప్పారు . ప్రతి మండలంలో 25 లీచ్ పిట్స్ నిర్మించే విధంగా లక్ష్యాన్ని నిర్దేశించినట్లు ఆయన పేర్కొన్నారు . కేటాయించిన లక్ష్యం పూర్తయ్యే వరకు యంపిడిఓలు నిరంతర పర్యవేక్షణ చేయాలని చెప్పారు . పూర్తి చేయాలన్న సంకల్పం లేకపోతే వెనుకబడతామని చెప్పారు . లీచ్పిట్స్ నిర్మాణం చాలా ప్రాధాన్యమైన అంశమని చెప్పారు . మరుగుదొడ్ల నిర్మాణంలో వెనుకంజలో ఉన్న యంపిడిఓలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జడ్పి సిఈఓకు సూచించారు . భద్రాచలం , సారపాక , అశ్వారావుపేట , గౌతంపూర్ , ఇల్లందులలో ప్లాస్టిక్ వ్యర్థాలు నిర్వహణ ప్లాంటు ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలని చెప్పారు . గ్రామాల్లో వెలువడుతున్న వ్యర్థాలను ప్రాసెసింగ్ చేసి పనికొచ్చే విధంగా వినియోగించుకోవడానికి చర్యలు చేపట్టాలని చెప్పారు . గోవర్ధన్ బయోగ్యాస్ ప్లాంటు ఏర్పాటుకు గ్రామ పంచాయతీని ఎంపిక చేయాలని డిఆర్డిఓకు సూచించారు . ఉపాధిహామి పథకం పనులు జరుగుతున్న ప్రదేశాల్లో కూలీలు ఎండదెబ్బకు గురికాకుండా రక్షణ చర్యలు చేపట్టాలని చెప్పారు . ఓఆర్ఎస్ ప్యాకెట్లు , అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలని చెప్పారు . ఎండలు తీవ్రంగా ఉంటున్నాయని కూలీలకు సౌకర్యాలు కల్పించాలని చెప్పారు . బృహత్ పల్లె పకృతి వనాలు 90 ఏర్పాటు చేశామని , మిగిలిన 4 ఏర్పాటు చేయాలని చెప్పారు . పెండింగ్ ఉన్న 51 తెలంగాణకు క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయాలని చెప్పారు . వేసవిలో మొక్కలు సంరక్షణ చర్యలు చేపట్టాలని , ట్యాంకుల్లో నిల్వ ఉంచిన నీళ్లు ఎండకు వేడెక్కుతాయని , అవే నీళ్లు మొక్కలకు పోయడం వల్ల చనిపోయే ప్రమాదం ఉందని జాగ్రత్తలు పాటించాలని చెప్పారు . నర్సరీల్లో మొక్కల సంరక్షణ చర్యలు పాటించాలని చెప్పారు . గౌతంపూర్ పంచాయతీకి జాతీయ స్థాయిలో అవార్డు రావడంపై కలెక్టర్ మాట్లాడుతూ అందరి సమిష్టి కృషి , చేపట్టిన పనులు ఫలితాలు వల్లే అవార్డు సాధించినట్లు చెప్పారు . లక్ష్యాలను సాధించడంతో పాటు సేవల్లో ప్రజల మన్ననలు పొందాలని ఆయన పేర్కొన్నారు . అవార్డుతో మరిన్ని బాధ్యతలు పెరిగాయని , అదే స్ఫూర్తిని కొనసాగించి మన జిల్లా మరిన్న అవార్డులు సాధనకు కృషి చేయాలని ఆయన సూచించారు . ఈ సమావేశంలో డిఆర్డిఓ మధుసూదన్ రాజు, డిపిఓ రమాకాంత్ , జడ్పి సిఈఓ విద్యాలత, పాల్గొన్నారు .

# సర్వ మత సామరస్యం..

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేయడమే కాకుండా ఉర్దూ అకాడమీ నిర్వహణకు రూ. 40కోట్లు కేటాయించినట్లు వివరించారు. శాంతియుత సమాజం కోసం ముస్లింలు చేస్తున్న ఉపవాస దీక్షలు విజయవంతం కావాలని మంత్రులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహమూది, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, ముస్లింలు పాల్గొన్నారు.

# రెవిన్యూ సమస్యలు త్వరితగతిన

(మొదటి పేజీ తరువాయి)

పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. కటాఫ్ తేదీ పొడిగించబడినందున ఇంతవరకు దరఖాస్తు చేయని వారిని, దరఖాస్తు చేసి తిరస్కరణకు గురయి వారిని ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. జీవో 59 అమలులో భాగంగా డిమాండ్ మేరకు లబ్ధిదారులు మొత్తం చెల్లించేలా చూడాలన్నారు. ఖమ్మం డివిజన్ లో రూ. 26 కోట్ల డిమాండ్ ఉండగా, రూ. 4 కోట్లు వసూలు అయినట్లు, అదేవిధంగా కల్లూరు డివిజన్ లో రూ. 40 కోట్ల డిమాండ్ ఉండగా, రూ. 5 కోట్లు ఇప్పటికి వసూలు అయినట్లు ఆయన అన్నారు. డిమాండ్ చెల్లించే విధంగా దరఖాస్తుదారుని చైతన్య పరచాలన్నారు. కళ్యాణలక్ష్మి, శాదిముబారక్ దరఖాస్తుల విచారణ ఎప్పటికప్పుడు చేస్తూ, దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలన్నారు. ఇట్టి పథకాన్ని ప్రభుత్వం గ్రీన్ ఛానల్ క్రిందకు తెచ్చినందున బడ్జెట్ కొరకు వేచివుండాల్సిన అవసరం లేదని, కావున తహశీల్దార్లు తమకు వచ్చిన దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకొని మంజూరుకు సమర్పించాలన్నారు. గుర్తించిన బల్క్ సమస్యలపై రైతులు దరఖాస్తులు సమర్పించేలా చూడాలని, సమస్యలు త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, డిఆర్వో శిరీష, ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసరావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు వెంకటేశ్వర్లు, రాంబాబు, సత్యనారాయణ, హౌజింగ్ డిఇ కృష్ణా రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు సండ్ర ఇఫ్తార్ విందు



**సత్తుపల్లి, ఏప్రిల్ 20(మనం న్యూస్) :** సత్తుపల్లి పట్టణ పరిధిలోని పాత సెంటర్ మసీదు రోడ్డు నందుగల జామా మసీద్ నందు స్థానిక శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య గురువారం సాయంత్రం రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్ధన నిర్వహించారు, అనంతరం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, ముస్లింలకు అత్యంత పవిత్రమైన మాసం రంజాన్ అని రంజాన్ ని పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొనటం ఎంతో సంతోషకరమన్నారు, ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు ముందుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం స్థానిక మాధురి ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని ముస్లిం సోదరులకు భోజనం వడ్డించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మోనార్క్ రఫీ, పట్టణ ప్రధాన కార్యదర్శి మల్లూరి అంకంరాజ, కౌన్సిలర్లు చాంద్ బాషా, తడికమల్ల ప్రకాశరావు, అద్దంకి అనిల్, గ్రాండ్ మౌలాలి, మసీదు ముస్లిం పెద్దలు, పలువురుకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అరచేతిలో ప్రపంచమంతా నిక్షిప్తమైన అనుబంధం : ఎస్ఐ వెంకటకృష్ణ



**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 20(మనం న్యూస్) :** అరచేతిలో ప్రపంచమంతా నిక్షిప్తమైన మొబైల్ ఫోన్ తో సగటు వ్యక్తికి విడదీయరాని అనుబంధం ఏర్పడింది. వివరాల్లో కెళ్తే ఖమ్మం రూరల్ పెద్దతండ కు చెందిన దిలీప్ ఈరోజు ఉదయం 5:30 సమయంలో తన మోటార్ సైకిల్ పై కూరగాయలకు వెళ్తుండగా నాయుడుపేట క్రాస్ రోడ్డు వద్ద తన జేబులో నుంచి మొబైల్ పడిపోయిన విషయంపై ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వగా తన మొబైల్ సి ఈ ఐ ఆర్ యాప్ ద్వారా అతి తక్కువ సమయంలో మిస్సింగ్ అయిన మొబైల్ ని ట్రాప్ చేసి ఖమ్మం రూరల్ పోలీసులు ట్రాప్ చేసి దొరక పరుచుకున్నారు వెంటనే పోగొట్టుకున్న ఫిర్యాదు దారుడు కి వెంటనే తన ఫోన్ అప్పగించారు. కుటుంబ సభ్యుల్లో ఒకడిగా, స్నేహితుడిగా ఇమిడిపోయింది. అటువంటి మొబైల్ ఒకసారి పోతే ప్రాణం పోయినట్టు అనిపిస్తుంది. అయినప్పటికీ.. పోలీస్ స్టేషన్లు చుట్టూ తిరగలేక చాలామంది వాటిపై ఆశలు వదిలేసుకుంటారు. కానీ తెలంగాణ పోలీసులు రూపొందించిన యాప్ లో 'హాయ్' అంటే చాలు పోయిన ఫోన్లను వెతికి రికవరీ చేస్తారు మన ఖమ్మం రూరల్ పోలీసులు. ఫోన్ పోయిన వెంటనే ఫిర్యాదు ఇవ్వగలరని ఎస్సై వెంకటకృష్ణ అన్నారు. బాధితులు దిలీప్ పోలీస్ స్టేషన్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపాడు...

## ఘనంగా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు



**ఖమ్మం, ఏప్రిల్ 20 (మనం బ్యూరో) :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యా లయంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి ఖమ్మం పార్లమెంట్ అబ్జర్వర్ కూరపాటి వెంకటేశ్వర్లు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కి 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసి దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చిన మహా నాయకుడు చంద్రబాబు అని అన్నారు అనంతరం వృద్ధాశ్రమంలో నగర పార్టీ కోఆర్డినేటర్ వడ్డెం.విజయ్ ఆధ్వర్యంలో మహిళలతో కలిసి పండ్లను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గుత్తా సీతయ్య రాష్ట్ర కార్యదర్శి నా గండ్ల మురళి సానబోయిన శ్రీనివాస్ గౌడ్ చలసాని ఝాన్సీ రాణి పారుపల్లి సురేష్ ప్యారిస్ వెంకన్న మందపల్లి కోటేశ్వరావు గుండ పిన్ని నాగేశ్వరావు ఎస్ కే బడే సాహెబ్ మేకల సత్యవతి తాడిశెట్టి స్వాతి తలపనేని జయరాం ఎర్నం జేమ్స్ కనపర్తి అనూష ఉన్నం శ్రీనివాస్ రంగిశెట్టి రంగమ్మ కామా అనిత సౌలం లావణ్య ఝాన్సీ ఆతుకూరి నరేష్ ఎస్వీ రమణ పొదిల భూపతి తిగుళ్ల రమణ ముమ్మడి వెంకట నరసయ్య గుడిపూడి నాగేశ్వరావు పెద్దినేని రామారావు బుడిగే శ్రీనివాస్ మేడ శ్రీనివాస్ సంపతి దివాకర్ టి భాస్కర్ బంక విజయ్ డివి సత్యనారాయణ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గృహ నిర్మాణానికి రూ. 10 లక్షలు ఇవ్వాలి




**కల్లూరు టౌన్, ఏప్రిల్ 20 (మనం న్యూస్):** కల్లూరు మండలపరిధిలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంద ఆధ్వర్యంలో గురువారం పేదల ఇంటి నిర్మాణానికి కోసం 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలం ఇవ్వాలని ,కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంద ఆధ్వర్యంలో తహసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎంఎల్ ప్రజా పంద కల్లూరు డివిజన్ కార్యదర్శి ఏ వెంకన్న మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్రంలో పేదవాళ్లు బతకడం కష్టంగా ఉంది. తినటానికి తిండి కట్టుకోవటానికి బట్ట, ఉండటానికి ఇల్లు లాంటి కనీస సౌకర్యాల కోసం కటకట లాడాల్సి వస్తుంది. ప్రొద్దస్తమానం రెక్కలు ముక్కలు చేసుకొని నాలుగు రాళ్లు సంపాదించుకొని కలో గంజి త్రాగి పొట్ట పోసుకునే బడుగు జీవులకు నిలువు నీడ లేని పరిస్థితి ఉంది. ప్రభుత్వాలు ఇలాంటి వారి కోసం ఇళ్ల స్థలాలు ఇవ్వాలి. మరియు సొంత జాగా ఉన్న వారికి నిర్మాణం కోసం కేంద్రం 5 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు మొత్తం పది లక్షల రూపాయలు ఇవ్వాలని , అలాగే కొత్త రేషన్ కార్డులు అర్హులైన వారికి ప్రభుత్వం మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎమ్మెల్ ప్రజా పంద కల్లూరు డివిజన్ నాయకులు కే పుల్లారావు, జె పరిమళ ,జై మాల్యాద్రి ,మంగన్న, అంబులన్నా, గద్దల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మెచ్చా



**దమ్మపేట, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ నందు ధాన్యం కొనుగోలు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ప్రారంభించారు. కార్యక్రమంలో ముందుగా ఏవో చంద్రశేఖర రెడ్డి మాట్లాడుతూ. వేసంగి వరి సాగునీ ఐదువేల రెండు వందల అరవై ఆరు ఎకరాలలో సాగు చేయడం జరిగిందని రెండు వేల ఆరు వందల అరవై ఆరు మంది రైతులు వరి పంటను వేశారని దీని అంచన 80 వేల క్వింటాలు ధాన్యం సేకరణ జరుగుతుందని ఆయన తెలియజేశారు తదనంతరం రైతులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అలాగే ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి సమస్యలు కలగకుండా చూడాలి అధికారులను ఆదేశించారు. బి ఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడు రైతుల పక్షాన ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు,ఎంపీపీ సోయం ప్రసాద్,వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున్ రావు, ఎమ్మార్వో స్వామి సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వర్లు, జి సి సి మేనేజర్ సుగ్గల నరసింహారావు ఉప సర్పంచ్ దారా యుగంధర్, కొయ్యల అచ్యుత్ రావు, పోతి నేని శ్రీరామ వెంకట్ రావు, చిన్నంశెట్టి సత్యనారాయణ, దమ్మపేట బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యార్లగడ్డ బాబు,అబ్దుల్ జిన్నా,పానుగంటి చిట్టి బాబు, పగడాల రాంబాబు పసుమర్తి రామభద్రరావు శ్రీరాములు సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు

### – 73 కేజీల భారీ కేక్ కట్ చేసిన తెలుగుదేశం శ్రేణులు



**ఇల్లందు, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :** ఇల్లందు తెలుగుదేశం పార్టీ నాయకులు ముద్రగడ వంశీ టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్ బాబు. ఆధ్వర్యంలో ఇల్లందు జగదంబ సెంటర్ లో గురువారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ముద్రగడ వంశీ 73 కేజీ ల భారీ కేక్ కటింగ్నిర్వహించారు.చంద్రబాబునాయుడు73వ జన్మదిన సందర్భంగా 73కేజీల భారీ కేక్ ను కట్ చేసి కార్యకర్తలకు, స్థానిక ప్రజలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలోతెలుగుదేశం పార్టీ ఇల్లందు సీనియర్ ముద్రగడ వంశీ, టిఎన్ఎస్ఎఫ్. రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్ బాబు మాట్లాడుతూ 72 సంవత్సరాలు పూర్తి చేసుకుని 73వ సంవత్సరంలో అడుగుపెడుతున్న నారా చంద్రబాబునాయుడు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నామని 28 ఏళ్ల కే మంత్రిగా ,9 సంవత్సరాల 9 నెలలు ముఖ్యమంత్రిగా13 సంవత్సరాలు ప్రతిపక్షనేతగా ఇటు రాష్ట్రంలోనూ సేవలందించిన చంద్రబాబు నాయుడు తన విజన్ తో ఉమ్మడి రాష్ట్రనిఎంతో ముందుకు తీసుకెళ్లారు. తెలంగాణ రాష్ట్ర ఆదాయంలో 60 శాతం ఆదాయం వస్తున్నా హైదరాబాద్ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసింది చంద్రబాబునాయుడు ని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఎంతో గర్వంగా చెప్పుకుంటున్నాము. అని వారు ఆనందం వ్యక్తం చేశారు.ఆనాడు హైదరాబాదును ప్రపంచ పటంలో నిలిపిన ఘనత చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని ఎన్నో అంతర్జాతీయ కంపెనీల హైదరాబాదులో తీసుకురావడంలో లో బాబు నాయుడు పాత్ర కీలకమని వారు తెలియజేశారు ఎంతో ఓర్పుతో నేర్పుతో నేటి రాజకీయ నాయకులకు ఆయన ఎంతో ఆదర్శమని అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ఎంతో క్రమశిక్షణతో ముందుకు సాగుతారు అని రానున్న కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా పార్టీ అధికారంలోకి వస్తుందని నారా చంద్రబాబునాయుడు తిరిగి ముఖ్యమంత్రి అవుతారని సందర్భంగా వారు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కారు నర్శన్న, శ్యామ్ తీవరి,అయ్యోరి నాగరాజు,కంది రవి,బాబు,శ్రీహరి రామయ్య,గ్గోలా రాజేష్, కొబ్బరి శివ,మాటేలా రత్నాకర్,నర్సింహా రావు, శిల్ప వెంకటేశ్వర్లు, రమేష్, దేవరకొండ నవీన్,సంజయ్,ఆటో జానీ,తెలుగు మహిళాలు తదితరులు పాల్గొన్నారు...

## నిరుపేద ముస్లిం కుటుంబాలకు నిత్యావసర వస్తువులు పంపిణీ



**ఇల్లందు, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :** ఇల్లందు భద్రాద్రి కొత్తగూడెంజిల్లా,ఇల్లందుపట్టణం,ఇల్లందులపాడులోని 'ప్రభుత్వ ఖాజీ ఖతీబ్ మక్కా మసీద్' నందు 100 నిరుపేద కుటుంబాలకు గురువారం నిత్యవసర వస్తువుల కిడ్స్ ను ముస్లిం మత పెద్దలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పండుగ అనగా నిరుపేదలు సమాజంలో సంతోషంగా జరపడానికి ఇస్లాంలో జకాత్ మెయిన్ స్తూపం ఎవరి దగ్గర అయితే ఏడున్నర తులాల బంగారం. 52 1/2 తులాల వెండి. సంవత్సరం వరకు నిల్వ ఉంటుందో లేక డబ్బుల రూపంలో బ్యాంకులో సంవత్సరం వరకు ఉంటుందో వారు తప్పనిసరి 100 కి రెండున్నర రూపాయల చొప్పున జకాత్ ముస్లింలకు ఇవ్వాల్సిందిగా ఇస్లాం బోధిస్తుంది. ఉద్యోగం లేక సరైన జీవనాధారం లేనటువంటి కుటుంబాలు కూడా రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకోవడానికి ఆదాయ వనరులు ఉండి బీదవారు కూడా పండుగని ఆనందంగా జరుపుకోవాలని ప్రతి ఒక్కరూ వారికి సహకరించాలని ఒక నియమాన్ని ఈ రంజాన్ పండుగ సూచిస్తుందని వారు పేర్కొన్నారు. ఈ పండుగలో బీదా ధనిక అనే భేదం లేకుండా రంజాన్ పండుగ వేడుకలు నిర్వహించుకోవడానికి ఒకరికొకరు సహకరించుకోవడం ఈ పండగ సిద్ధాంతం అని వారు తెలిపారు. రంజాన్ మాసంలో ఒక్క రూపాయి అల్లా కొరకు దానం చేస్తారో అల్లా తల ఒక రూపాయి కి బదులుగా 70 రూపాయల పుణ్యం కల్పిస్తాడని ఇస్లాం బోధిస్తుంది. పేద ముస్లింలకు ఉంటారో అనాథలై ఉంటారో వారికి మాత్రమే వర్తిస్తుంది. ఈ ముక్క ఉద్దేశం తోనే ఇల్లందు మండలం కాజి ఓ కతిభ్ మక్కా మసీద్ సమక్షంలో రంజాన్ కిడ్స్ 100 నిరుపేదలకు అందజేయడం జరుగుతుంది అని వారుతెలిపారు.....ఈ కార్యక్రమంలోఅతిధులుగా....మౌలానా మహమ్మద్ ఇనయతుల్ల రషీది, ఎస్ కే వై గౌస్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ డి. జానీ పాషా, కాంగ్రెస్ నాయకులు జానీ, మసీద్ ప్రెసిడెంట్లు, ఇల్లందులపాడు యూత్ తదితరులు పాల్గొన్నారు..

# క్రీడల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

### – జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య



**ఇల్లందు, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :** ఇల్లందు మండలం,సుదిమల్ల గ్రామపంచాయతీ, కొత్తూరు గ్రామంలో గురువారం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ . కోరం కనకయ్య ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని యువత విద్యతో పాటు క్రీడల్లో సైతం రాణించాలని, అదేవిధంగా స్నేహపూరిత వాతావరణంలో క్రీడలు నిర్వహించుకోవాలని, గెలుపోటములు సహజమని ఓటమిని స్ఫూర్తిగా తీసుకొని పొరపాట్లను గుర్తించి ముందు జీవితంలో పాల్గొని క్రీడల్లో విజయం సాధించడానికి పూర్తిగా తీసుకోవాలని వారు క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు ముఖ్యంగా వేసవి కాలం దృష్ట్యా క్రీడాకారులకు మంచినీరు,మజ్జిగ లాంటి తదితర వసతుల ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు..మొదటగా తలపడనున్న కొమరం పులి చీమల పులి జట్ల మధ్య జరుగుతున్న పోరును టాస్ వేసి ప్రారంభించి,క్రీడాకారులను పరిచయం చేసుకున్న అనంతరం పట్టణ,మండల నాయకులతో కలిసి క్రికెట్ ఆడి యువకుల్లో ఉత్తేజంనింపారు..ఈకార్యాక్రమంలో వారివెంట ఎంపీపీ చీమల నాగరత్నమ్మ,స్థానిక సర్పంచ్ కల్తీ పద్మ,మాజీ ఎంపీపీ మోకాళ్ళ వెంకటమ్మ,ఎంపీటీసీలు మండల రాము,పూనెంసురేందర్,నాయకులు మడుగు సాంబమూర్తి, జానీపాషా,తాటి బిక్షం,ఐలయ్య,ఊరుగొండ ధనుంజయ్,సిలివేరు రమేష్,బానోత్ శారదా,గుగ్లోత్ నాగార్జున, ఆముదాల ప్రసాద్, రావూరి సతీష్,ప్రసన్న కుమార్ యాదవ్,పండు,దుంపటి సాయి,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు...

# డబల్ బెడ్ రూం ఇండ్లు, ఆసరా పెన్షన్లు అందని ద్రాక్షేనా..?

## – విమర్శించిన సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా



**ఇల్లందు, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :** ఇల్లందు సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా ఇల్లందు డివిజన్ కార్యదర్శి నారాయణ రాజు ఇల్లందు మండల కార్యదర్శి పూలే కుమార్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కు అందజేశారు ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు మాట్లాడుతూ సిపిఐ( ఎంఎల్ )ప్రజాపందా తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆసరా పెన్షన్లు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని, రేషన్ షాపుల ద్వారా నిత్యవసర వస్తువులన్నీ ఉచితంగా సరఫరా చేయాలని, వంటగ్యాస్, నిత్యవసర సరుకుల ధరలను తగ్గించాలని, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు అర్హులైన వారందరికీ పెన్షన్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అని సీఎం కేసీఆర్ స్టేజీలపై ప్రగల్భాలు పలికారని నేడు వాటి ఊసే లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండుసార్లు గెలిచి మూడోసారి ఎన్నికల సమయం ఆసన్నమైన కనీసం వాటి ఊసే లేదని దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, ఆ తర్వాత ప్రజల్ని మోసగిస్తుందని ఇప్పటికైనా ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం అర్హులైన వారికి రేషన్ కార్డులు కూడా అందించడం లేదని నిత్యవసర వస్తువులను రేషన్ షాపుల ద్వారా ఉచితంగా అందించాల్సింది పోయి అధిక ధరలు ఆకాశాన్ని అంటుతున్న పట్టించుకోవడంలేదని, అందువల్ల పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలు కడుపునిండా అన్నం తినలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే రాబోవు కాలంలో ఆహార కొరత పెరిగి పేద, మధ్యతరగతి ప్రజలు న్యూట్రిషన్ ప్రాబ్లం తో అనేక రోగాల పాలై జీవితాలను కోల్పోవాల్సి వస్తుందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తగు చర్యలు చేపట్టాలని లేకపోతే ప్రజాపందా ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) ప్రజాపందా జిల్లా నాయకులు బుర్ర వెంకన్న ,వాంకుడోత్ అజయ్, పోలారం ఉప సర్పంచ్ శ్రీరామ్ కోటయ్య, సిపిఐ (ఎంఎల్ )ప్రజాపందా నాయకులు ఇస్లావత్ కోటేష్, ధారావత్ దేవా ,వాంకుడోత్ శంకర్ ,సమ్మయ్య ,వెలుగు శాంతయ్య, కోటయ్య పాల్గొన్నారు...

# రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేది కాంగ్రెస్ పార్టీనే

## – జిల్లాలో ఐదు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ గెలవబోతోంది

## – జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొదెం వీరయ్య




**భద్రాచలం, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :** కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి నాయకుడు కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొదెం వీరయ్య పిలుపునిచ్చారు. గురువారం భద్రాచల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని నియోజకవర్గాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య అధ్యక్షతన సమీక్ష సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాంలో పిసీసీ సెక్రటరీ ఆవుల రాజిరెడ్డి , పిసిసి సభ్యులు అశ్వరావుపేట, పినపాక నియోజకవర్గం సమన్వయకర్త శ్రీకాంత్ రెడ్డి హాజరు కావడం జరిగింది.ఈ సమావేశాన్ని ఉద్దేశించి పొదెం వీరయ్య మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రంలో అధికారంలోకి రాబోతుందని,అదేవిధంగా జిల్లాలోని ఐదుకు ఐదు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే విజయం సాధిస్తారని,దానికి అనుగుణంగానే ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్తలను సమన్వయం చేసుకొని విజయం దీక్షగా అడుగులు వేయాలని అన్నారు. గుర్తుపెట్టుకోవాల్సింది ఒక్కటే. అధిష్టానం నిర్ణయించిన వారికే టికెట్లు వస్తాయని వారి గెలుపు కోసం మనందరం కృషి చేయాల్సి ఉంటుందని తెలిపారు.ఈ సమావేశంలో భద్రాచలం,పినపాక ,ఇల్లందు ,కొత్తగూడెం అశ్వరావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# కొరిపల్లి శ్రీనివాస్ మాదిగకి 'దళిత రత్న' అవార్డు ప్రదానం



**ఖమ్మం, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా ఏప్రిల్ 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను హైదరాబాద్ రాజధానిలో రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, షెడ్యూల్ క్యాస్ట్ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేతుల మీదుగా దళిత అవార్డు గ్రహీత కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ కి శాలువా కప్పి దళిత రత్న అవార్డును ప్రధానం చేసినారు. రాష్ట్ర ప్రభుత్వం తాను చేసిన సేవలను గుర్తించి దళితరత్న అవార్డును ప్రధానం చేసినందుకు శ్రీనివాస్ మాదిగ కోరిపల్లి ధన్యవాదాలు తెలిపారు. గత 30 సంవత్సరాలుగా దళితుల అభ్యున్నతి కోసం వారి పక్షాన పక్షాన పోరాటం చేసినట్లు తెలిపారు. తనకు సహకరించిన అధికారులకు, అధ్యక్షులు భాస్కర్ మాదిగకి జాతీయ అధ్యక్షులు దండు సురేందర్ మాదిగకి జాతీయ ఉపాధ్యక్షుడు కి క్యాదాసి భాస్కర్ మాది గారికి రాష్ట్ర అధ్యక్షులు కొంగ శంకర్ మాదిగకి రాష్ట్ర జిల్లా కమిటీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలుక రాజనర్సిమాదిగ కుమార్ మాదిగ ఎం ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు శాంతి కుమార్ రాష్ట్ర నాయకులు రాయబారపు కుటుంబరావు మాదిగ వెంకటేష్ మాదిగ శ్రీను మాదిగ రాజలింగం మాదిగ కొండపల్లి మధు మాదిగ మేదరి ప్రసాద్ మాదిగ చింతా లక్ష్మణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# ఏఎస్పీ పారితోష్ పంకజ్‌ను కలిసిన గ్రీన్ భద్రాద్రి సభ్యులు



**భద్రాచలం, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :** భద్రాచలం ఎ.ఎస్.పి. పారితోష్ పంకజ్ని గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు కామిశెట్టి కృష్ణార్జునరావు, గౌరవాధ్యక్షులు డా. గోళ్ళ భూపతిరావు మర్యాదపూర్వకంగా కలిసి ఒక మొక్కను బహుకరించారు. గ్రీన్ భద్రాద్రి కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎ.ఎస్.పి. పారితోష్ పంకజ్ మాట్లాడుతూ సేవ కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. ఆఫీసు ప్రాంగణంలో పచ్చదనానికి తోడ్పాటు అందించాలి అని కోరారు. భవిష్యత్ లో సహాయసహకారాలు ఎప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు.

# బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే మెచ్చా పరామర్శ



**దమ్మపేట, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :** బుధవారం ఆకినేపల్లి పంచాయతీ రంగవారిగూడెం గ్రామంలో గ్యాస్ సిలిండర్ పేలి అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న నేపథ్యంలో గురువారం స్థానిక ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాధితులను తప్పనిసరిగా ప్రభుత్వం ఆదుకుంటుందని ఆయన తెలియజేశారు అలాగే రెండు కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు అలాగే ఇంట్లో ఎవరూ లేని సమయంలో అగ్ని ప్రమాదం జరగటంతో పెను ప్రమాదం తప్పిందని ఆర్థికంగా చాలా నష్టపోయారని అధైర్య పడవద్దు అని అండగా నేనుంటానని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక బి ఆర్ఎస్ నాయకులు స్థానిక ఎమ్మార్వో ఎం స్వామి తదితరులు పాల్గొన్నారు

# ఐకేపీ వీఓఏలకు మద్దతు తెలిపిన టీపీసీసీ సభ్యురాలు వగ్గేల పూజ

## – కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అందరి సమస్యలు తీరుతాయి



**దమ్మపేట, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల రెవెన్యూ కార్యాలయం ముందు ఐకేపీ వీఓఏలు ఉద్యోగులు చేస్తున్న నిరవదిక సమ్మెలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు వగ్గేల పూజ పాల్గొని వారి సమస్యలు తెలుసుకొని వారు తలపెట్టిన సమ్మెకు మద్దతూ తెలిపుతూ ప్రభుత్వం వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా వగ్గేల పూజ మాట్లాడుతూ ఐకేపీ వీఓఏలు అడుగుతున్న న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించాలని, 26 వేల రూపాయల జీతం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, తెలంగాణ రాష్టం లో ప్రభుత్వ ఉద్యోగుల అందరికి కెసిఆర్ అన్యాయం చేస్తున్నారనీ, విద్య, వైద్యం కూడా పేద ప్రజలకు అందని పరిస్థితి ఏర్పడిందనీ ప్రభుత్వం తీరూను తీవ్రంగా ఎండగట్టారు, కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే అందరికి సమన్యాయం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బుసి పాండురంగా,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కందుల వెంకటేష్ రావు,, బండారు మహేష్,, చంద్రుగొండ మండలం మద్దుకూరు సర్పంచ్ పదం వినోద్,కేశవ,మహేష్, వెంకీ,తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి వివోఏ సమ్మెకు ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మద్దతు



**చర్ల, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :** చర్ల మండలంలో నిరవధిక సమ్మె నాలుగో రోజుకు చేరింది సమ్మెకు ఉపాధ్యాయ అధ్యక్షులు ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మద్దతు ప్రకటించారు. ఈ సమ్మెలో భాగంగా మాట్లాడుతూ ఐకెపి వివో ఎలా సెర్ప్ ఉద్యోగులుగా కనీస వేతనం 26,000 రూ ఇవ్వాలని 10 లక్షల సాధారణ భీమా ఆరోగ్య బీమా సౌకర్యం గ్రేడింగ్ తో సంబంధం లేకుండా ప్రతి నెల వివోఏ వ్యక్తిగత ఖాతాలు చెల్లించాలని ఆయన మాట్లాడుతూ మద్దతు ప్రకటించారు . వారి డిమాండ్స్ క్షణమే అమలు చేయాలని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి తెలిపారు.

# ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు

## – చిత్రలేఖన ,వ్యాసరచన విజేతలకు బహుమతులు



**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :**ఈ నెల 14న ప్రారంభమైన అగ్నిమాపక వారోత్సవాలు గురువారంతో ముగిశాయి. వారోత్సవాల్లో భాగంగా సత్తుపల్లి అగ్నిమాపక శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ వర్గాల ప్రజలకు అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలను అప్రమత్తం చేసే కార్యక్రమాలు చేపట్టారు. జన సామర్థ్యం గల బస్టాండ్ కూడలి, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలు , ఆసుపత్రులు , పరిశ్రమలు తదితర ప్రదేశాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అగ్నిమాపక యంత్రాలు, పరికరాలు, ఫైర్ బుల్లెట్లు గురించి అవగాహన కల్పించారు. వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు.గురువారం విశ్వశాంతి విద్యాలయంలో ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ముగింపు వారోత్సవాల్లో అగ్నిమాపక అధికారి చంద్రశేఖర్ రెడ్డిని సత్కరించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు .వారోత్సవాలు విజయవంతం చేసిన అగ్నిమాపక సిబ్బంది వెంకటేశ్వరరావు, ఫైజుద్దీన్ ,వీరభద్రం, రాజు, రాజేందర్ లను అభినందించారు.

# ప్లూటూ జింక ముందు ఊదండీ.... పొంగులేటి ముందు కాదు...!

**– ఆయన పొలిటికల్ సింహం... సింగిల్‌గానే వస్తున్నాడు...!!**

**– దమ్ము, ధైర్యం ఉంటే రాబోయే ఎన్నికల్లో ఢీకొనండి**

**– తాతా మధు, పల్లా రాజేశ్వరరెడ్డికి మద్దినేని స్వర్ణకుమారి స్వీట్ వార్నింగ్**



**ఖమ్మం, ఏప్రిల్ 20 (మనం బ్యూరో) :** ప్లూటూ జింక ముందు ఊదండీ ... పొలిటికల్ సింహం పొంగులేటి ముందు కాదు...! దమ్ము ధైర్యం ఉంటే రాబోయే ఎన్నికల్లో దమ్ము, ధైర్యం ఉంటే పొంగులేటిని ఢీకొనండని ఎమ్మెల్సీ లు తాతా మధు, పల్లా రాజేశ్వరరెడ్డి సహా పలువురు బీఆర్ఎస్ నేతలకు మద్దినేని బేబి స్వర్ణకుమారి స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. గత మూడు నాలుగు రోజులుగా వారు వ్యవహరిస్తున్న తీరు... పొంగులేటి పై చేస్తున్న వ్యాఖ్యలను తిప్పికొట్టేందుకు ఖమ్మంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి పార్టీలోకి డబ్బు కోసం, కాంట్రాక్ట్ ల కోసం వచ్చారని అనడం చాలా హాస్యాస్పదంగా ఉందని దుయ్యబట్టారు. రూ.2900 కోట్ల కాంట్రాక్ట్ లు అందరికీ ఎలా కేటాయించారో తమ నాయకుడికి అలానే కేటాయించారని, అందులో తమ నాయకుడికి ప్రత్యేకంగా కేటాయించిందేమి లేదన్నారు. ఆ కాంట్రాక్ట్ లలో ఆరుశాతం కమిషన్ ఇచ్చామని, అవసరం వచ్చినప్పుడో... అవకాశం వచ్చినప్పుడో వాటిని బీఆర్ఎస్ నేతలకు ఎలా ఇచ్చామో తెలియజేస్తామన్నారు. హైదరాబాద్ లో వేల ఎకరాలను ఆంధ్ర వాళ్లకు విక్రయించింది మీ సీఎం కేసిఆర్ కాదా అని ప్రశ్నించారు. దేశ వ్యాప్తంగా అన్ని పార్టీలకు తానే పెట్టుబడి పెడతానని మీ ముఖ్యమంత్రి అన్న మాటలు నిజం కావా అని గుర్తుచేశారు. మీది ధనరాజకీయమా కష్టపడి సంపాదించుకున్న దాంట్లో ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం ధనరాజకీయమా అని ప్రశ్నించారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డిని బీఆర్ఎస్ అధినేత తడి గుడ్డ పెట్టి గొంతుకోసిన మాట వాస్తవం కాదా..? మంత్రి మల్లారెడ్డి పాలు అమ్మిన, పూలు అమ్మిన అంటే తప్పు లేదు కానీ పొంగులేటి కష్టపడి పైకి వచ్చా అని చెప్పడం మాత్రం తప్పా అని ప్రశ్నించారు. నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కాంట్రాక్ట్ విషయంలో అవినీతి జరిగింది అంటున్నారు. గత తొమ్మిదేళ్ల నుండి ఎటు పోయారన్నారు. మధిర నియోజకవర్గానికి ఇంఛార్జీ గా ఉన్న పొంగులేటి నాటి టీఆర్ఎస్ పార్టీకి 80 వేల ఓట్లు తీసుకువచ్చింది నిజం కాదా..? అని గుర్తు చేశారు. 2018 ఎన్నికల్లో కందాల ఉపేందర్ రెడ్డి గెలుపుకోసం పనిచేసిన మీరా పొంగులేటి ని విమర్శించేదని ఆరోపించారు. రైతు బంధు అధ్యక్షుడుగా చెప్పుకుంటున్న పల్లా రాజేశ్వర రెడ్డి చీమలపాడు బాధితులకు ఎందుకు న్యాయం చేయాలేకపోయారన్నారు. ప్రగతి భవన్ లో పల్లా రాజేశ్వర్ రెడ్డితో కలిసి సీఎం కేసీఆర్ కాళ్ళు పట్టుకుని, మందు పోసి ఎమ్మెల్సీ పదవి తెచ్చుకున్న తాతా మధు పొంగులేటి పై ఆరోపణలు చేస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దేవా చేశారు. తాతా మధును రాజకీయంగా బొందపెట్టేదాకా తాము తగ్గే ప్రసక్తే లేదని ప్రతినబూనరు. ఈ విలేకరుల సమావేశంలో కార్పొరేటర్ మలీదు జగన్, సర్పంచ్ పరికపల్లి శ్రీను, నారపోగు వెంకటేశ్వర్లు, దేవరపల్లి అనంత రెడ్డి, మద్ది కిశోర్ రెడ్డి, చింతమళ్ల గురుమూర్తి, రాము, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**– ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ**



**భద్రాచలం, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :** 2023 – 24 విద్యా సంవత్సరం నకు గాను హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట, రామంత పూర్, హైదరాబాదు నందు ఒకటవ తరగతిలో డే బోర్డరుగా ప్రవేశమునకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అర్హులైన గిరిజన విద్యార్థుల నుండి దరఖాస్తుల కోరుచున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన గిరిజన విద్యార్థులు నిర్ణీత దరఖాస్తు నమూనాపై అన్ని వివరములు పూరించి ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటో అతికించి నిబంధనల లో పేర్కొన్న విధముగా ధ్రువపత్రములు జత పరచాలని, విద్యార్థి 1, 1, 2017 నాడు గాని ఆ తర్వాత గాని అనగా 31,12, 2017 లోపు జన్మించిన వారై ఉండాలని, ఇట్టి జనన ధ్రువీకరణ పత్రము సంబంధిత మండల రెవెన్యూ అధికారి లేదా మున్సిపాలిటీ నుండి పొందాలని, వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతం వారికి 1,50,000/– మరియు పట్టణ ప్రాంతం వారికి 2,00,000/– లోపు కలిగి ఉండి సంబంధిత మండల రెవెన్యూ అధికారుల నుండి పొందాలని ,కులము, నివాస దృవీకరణ పత్రములు సంబంధిత మండల రెవెన్యూ అధికారుల నుండి పొందాలని ఆయన అన్నారు.ఇట్టి ప్రవేశమునకు ఎంపిక లాటరీ పద్ధతిలో జరుగునని పైన చూపిన నిబంధనలకు అర్హులైన విద్యార్థులు ఈనెల 29న సాయంత్రం 05 గంటల లోపు వారి దరఖాస్తులను ఉపసంచాలకులు ,గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయము, ఐటిడిఏ భద్రాచలం నందు సమర్పించాలని, లాటరీ నిర్వహించు తేదీ 03 మే 2023 సాయంత్రం 05 గంటలకు ఐటీడీఏ కార్యాలయం భద్రాచలం నందు నిర్వహించబడునని, కావున అభ్యర్థులు దరఖాస్తుకు పైన తెలిపిన అన్ని ధ్రువ పత్రములు జిరాక్స్ కాపీలు జతపరచాలని ఆయన అన్నారు.

# మండల స్థాయి ప్రధానోపాధ్యాయుల వార్షిక సమీక్ష సమావేశం

**– ఎంఈఓ పిల్లి శ్రీనివాస్**



**ఇల్లందు, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :** ఇల్లందు మండలం రొంపేడు ఆశ్రమ పాఠశాల నందు మండల స్థాయి పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో వార్షిక సమీక్షా సమావేశం బుధవారం ఎం ఈ ఓ. పిల్లి. శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించుకున్నారు. సమీక్ష సమావేశంలో గడిచిన విద్యాసంవత్సరంలో పాఠశాలలో నిర్వహించిన విద్యాకార్యక్రమాల పై సమీక్ష నిర్వహించారు. అనంతరం మండల పరిధిలోని . ప్రధానోపాధ్యాయులు వారి వారి పాఠశాల కార్యక్రమాలపై నివేదిక చదివి విద్యాశాఖ అధికారికి అందజేసారు.ఈ సంవత్సరం పిల్లల విద్యా స్థాయి గురించి చర్చించారు. రాబోయే విద్యా సంవత్సరం లో చేపట్టాల్సిన కార్యక్రమాలను తెలిపారు. జిల్లా కోఆర్డి నేటర్ నాగరాజశేఖర్ మాట్లాడుతూ రాబోయే సంవత్సరంలో ప్రతీ టీచర్ కు ట్యాబు లను పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కోఆర్డినేటర్స్ సైదులు, సతీష్ కుమార్ , కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయులు .టివిఆర్ఎన్. స్వామి. యాదమ్మ, వీరబద్రరావు, శారద, నాగేశ్వర్రావు, లాలు ఉపాధ్యాయ సంఘ నాయకులు ప్రధానోపధ్యాయులు రవి, వెంకటేశ్వర్లు, అనసూర్య, రమేశ్ రిసోర్స్ పర్సన్స్ రాందాస్,నాగులస్వామి, మొదగులవారు పాల్గొన్నారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన కలెక్టర్, సీపీ



**ఖమ్మం, ఏప్రిల్ 20 (మనం బ్యూరో) :** బదిలీపై వెళుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ టి. శ్రీనివాసరావును గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందిస్తున్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ ఆదర్శ్ సురభిలు.

# ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ నవీన్‌ను పరామర్శించిన కలెక్టర్, సీపీ



**ఖమ్మం టౌన్, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :** జిల్లాలోని కారేపల్లి మండలం చీమలపాడు గ్రామంలో ఈ నెల 12న జరిగిన గ్యాస్ సిలిండర్ పేలుడు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి స్థానిక సంకల్ప హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ నవీన్ ను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభిలు గురువారం పరమర్శించారు. బాధితుని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితుడికి అందుతున్న వైద్యం గురించి వైద్యులతో మాట్లాడారు. అధైర్య పడవద్దని, ప్రభుత్వ పరంగా అన్నివిధాల అదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ లాఆర్డర్ సుభాష్ చంద్ర బోస్, టౌన్ ఏసీపీ గణేష్ , ట్రాఫిక్ ఏసీపీ రామోజీ రమేష్ ,ఎస్బి ఏసీపీ ప్రసన్న కుమార్ తదితరులు ఉన్నారు.

# చైత్ర బహుళ అమావాస్య సందర్భంగా గోశాలకు దాణా వితరణ



**ఖమ్మం, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :** శ్రీ స్థంభాద్రి సేవా సమితి వారి ఆధ్వర్యంలో స్థానిక గొల్లగూడెం లోని ఓమ్ శ్రీకృష్ణ గోశాల వారికీ చైత్ర బహుళ అమావాస్య తిథిని పురస్కరించుకొని నగర పెద్దలు, స్థానిక దాల్ మిల్ యజమానులు, గో ప్రేమికులు, సేవా సమితి సభ్యుల ద్వారా సేకరించిన రూ.58,,000ల విలువగల గో దాణా కు సంభందించిన తవుడు, మినప, పెసర, కంది, బొబ్బర చున్నీ, బెల్లం బాక్సులు, ఆకుకూరలు, బియ్యం, కల్లుప్పు కట్టలు తదితర వస్తువులను శ్రీ స్థంభాద్రి సేవా సమితి వారు దాతల పక్షాన వితరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీ నరసింహారావు, కార్యదర్శి పెనుగొండ శ్రీనివాసరావు, సభ్యులు జంగిలి రమణ, సూరినేటి మల్లేశం, పెనుగొండ ఉమాశంకర్ రావు, సోమారపు సుధీర్ కుమార్, పులిపాటి సంపత్ కుమార్, పసుపులేటి రాజేంద్రప్రసాద్, కుమ్మరకుంట్ల మురళి, సిరికొండ వెంకటేశ్వర్లు, ఇమ్మడిశెట్టి నారాయణరావు దంపతులు, వంగవీటి శ్రీనివాసరావు లతో పాటు గోశాల భాద్యులు శ్రీ ఓం నారాయణ ఖండేల్వాల్, కేసా హనుమంతరావు దాతల పేరున గోపూజలు చేయించారు.



# విద్యార్థులకు జంతుశాస్త్ర పిండోత్పత్తిపై అవగాహన సదస్సు

**భద్రాచలం, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలం నందు జంతు శాస్త్ర విభాగం గురువారం బీఎస్సీ జంతుశాస్త్ర విద్యార్థులకు ఎస్ ఆర్ బి జి ఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఖమ్మం జంతు శాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. సునంద పిండోత్పత్తి శాస్త్రం పై విస్తృత ఉపన్యాసమును ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమం అధ్యక్షులు కళాశాల ప్రిన్సిపాల్ డి. భద్రయ్య మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల పాఠ్యాంశ విస్తృతిని పెంచుతాయి అని పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జంతు శాస్త్ర అధ్యాపకులు డా. శ్రీను,. దుర్గ భవాని,. పావనీ లు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖలో ఎస్ఐ, కానిస్టేబుల్ రాత పరీక్షల ఉచిత శిక్షణ తరగతుల ముగింపు

## – జెకె సింగరేణి స్కూల్ గ్రౌండ్‌లో ఓపెన్ జిమ్ ప్రారంభించిన ఇల్లందు ఏరియా జిఎం షాలేంరాజు

**ఇల్లందు, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా సేవా సమితి ఆధ్వర్యంలో పోలీస్ శాఖ ఎస్.ఐ, కానిస్టేబుల్ వ్రాత పరీక్ష కొరకు ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణ తరగతులు గురువారం ముగిశాయి. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఇల్లందు సింగరేణి ఏరియా జియం యం.షాలేము రాజు. మాట్లాడుతూ సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు సాదించాలని సూచించారు.అదేవిధంగా శిక్షణా తరగతులకు ముందుకొచ్చిన ఉపాధ్యాయులను అభినందిస్తున్నట్లు తెలిపారు.జీవితంలో ఎంచుకున్న లక్ష్య సాధన కొరకు మరింతగా కృషి చేయాలన్నారు.పరీక్ష కేంద్రంలో ఎలాంటి ఒత్తిళ్లకు లోనవవద్దనిసూచించారు. ప్రైవేటు సంస్థల్లో ఇదే శిక్షణ వేల రూపాయల ఖర్చు అవుతుందని కార్మిక కార్మిక ఇతరుల యువత భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని ఉచిత కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని ఈ ఉచిత శిక్షణ తరగతులను ఉపయోగించుకొని ఈ లక్ష్యాన్ని సాధించాలని వారు తెలిపారు .ఈకార్యక్రమంలో రక్షణ అధికారి పంజాల శ్రీనివాస్, డీజీయం (పర్సనల్) జీవి మోహన్ రావు, సీనియర్ పర్సనల్ అధికారులు జి.శ్రీహరి, కె.సాయి స్వరూప్, సివిల్(ఇ.ఇ)వెంకటేశం,గుర్తింపు సంఘ ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, ఉపాధ్యాయులు బొద్దుల శ్రీనివాస్,సంగాలసుధాకర్, అభ్యర్థులుపాల్గొన్నారు.



**ఓపెన్ జిమ్ ప్రారంభించిన జీఎం షాలేం రాజు :** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జేకే కాలనీ సింగరేణి హైస్కూల్ పాఠశాల క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను గురువారం ఏరియా జనరల్ మేనేజర్ యం.షాలేము రాజు ప్రారంభించారు.ఈసందర్భంగా జియం మాట్లాడుతూ ఉద్యోగులు,వారి కుటుంబ సభ్యులు పట్టణ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండేందుకు ఓపెన్ జిమ్ ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు.ఈ ఓపెన్ జిమ్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అంతేకాకుండా వాకింగ్ ట్రాక్, టాయిలెట్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో రక్షణ అధికారి పంజాల శ్రీనివాస్, డీజీయం (పర్సనల్) జీవి మోహన్ రావు,సీనియర్ పర్సనల్ అధికారులు జి.శ్రీహరి, కె.సాయి స్వరూప్,సివిల్(ఇ.ఇ) వెంకటేశం,గుర్తింపు సంఘ ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, పాఠశాల ఉపాధ్యాయులు సంఘాల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

**మధిర, ఏప్రిల్ 20 (మనం న్యూస్):** మధిర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 73వ జన్మదిన కార్యక్రమాన్ని మధిర టౌన్ పార్టీ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు అధ్యక్షతన నిర్వహించరు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం , రాష్ట్ర నాయకులుచేకూరి శేఖర్ బాబు ముఖ్య అతిథులుగా ప పాల్గొన్నారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కేక్ కట్ చేసి, 16వ వార్డు కౌన్సిలర్ వీరమాచినేని నాగ సులోచన బర్త్ డే కేక్ కట్ చేసి, అనంతరం ప్రభుత్వ హాస్పిటల్లో పేషెంట్లకు పండ్లు పంచారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ, కాలేజీ దశ నుండి ఇప్పటివరకు ఎంతో క్రమశిక్షణతో విజన్ ఉన్న నాయకుడిగా, దేశ రాజకీయాల్లోనే కాకుండా ప్రపంచ దేశాల్లో గుర్తింపు తెచ్చుకున్న నాయకుడు చంద్రబాబు నాయుడు అని, కొనియాడారు.ఇరు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు పరిపాలన ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మధిర పట్టణ సీనియర్ తెలుగుదేశం నాయకులు వంగల రామకోటి, చెరుకూరి కృష్ణారావు, వేమూరి సునీల్ కుమార్, గడ్డం రమేష్, మధిర టౌన్ వార్డ్ కౌన్సిలర్స్, వంకాయల పాటి వెంకట నాగేశ్వరరావు, వీరమాచినేని నాగసులోచన, పగిడిపల్లి విజయమ్మ, రత్నకుమారి, వరమ్మ, వేల్పుల కొండ, వనమా వెంకటే, వీరమాచినేని అశోక్, బోనాల ప్రసాద్, దేవ బత్తిని ఎంకటి, గడ్డం మల్లికార్జునరావు, నాగులవంచ శ్రీనివాసరావు, చావా రాము,బి రాయప్ప, టి చలపతిరావు, అను మొలు సతీష్, చెన్నం స్వామి, ఈశ్వరరావు, పుట్ట భాస్కరరావు,ఇంకా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





# ఇంద్రవెల్లి ఘటన అత్యంత అమానుషం

## – సంస్మరణ సభలో వక్తలు

**ములకలపల్లి, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :** ఇంద్రవెల్లి నెత్తుటి జ్ఞాపకానికి 42 ఏళ్ళు నిండిన సందర్భంగా ఆ ఘటనలో అసువులు బాసిన ఆదివాసీ అమరులకు గురువారం ఘనంగా నివాళులర్పించారు. సోయంగంగులుగూడెం లో ఏర్పాటుచేసిన అమరవీరుల సభలో సోయం కన్నమరాజు ఆదివాసీ 9 తెగల సమన్వయ కర్త, పోడియం బాలరాజు ఏ ఈ డబ్ల్యు సి ఏ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు మాట్లాడారు. జల్ జంగిల్ జమీన్ నినాదం తో ర్యాలీ నిర్వహిస్తున్న ఆదివాసి బిడ్డలను 1981 లో అప్పటి ప్రభుత్వం అత్యంత పాశవికంగా కాల్చిచంపిందని ఆ ఘటనలో 100 మంది ఆదివాసీలు చనిపోయారన్నారు. 42 ఏళ్ళు కావస్తున్నా ఆ డిమాండ్ల తో పాటు ఆదివాసీల మనుగడ కోసం అనేక డిమాండ్లు చేరాయన్నారు. ఆదివాసీల మనగడ అడవితో ముడిపడిందని అడవిపై హక్కు ముమ్మాటికీ ఆదివాసీలదే అన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఆదివాసీ ప్రాంతాలు దోపిడీకి గురవుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించాలని, ఓపెన్ కాస్ట్ నిలిపివేయాలని, ఏజెన్సీ లో 100 శాతం ఉద్యోగాలు ఆదివాసీలతోనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మడకం శ్రీను ఏడీఈ ఏఈడబ్ల్యుసిఏ, సనప కోటేశ్వరరావు (తుడుదెబ్బ జిల్లా అధ్యక్షులు)వర్స లక్ష్మయ్య, గానిబోయిన చింపిరయ్య, పాలేబోయిన వెంకటేశ్వర్లు, ఊకే ముక్తేశ్వరవు, సోయం సత్యనారాయణ, కొంద్రు సుధారాణి, సోయం చిన్నారి, సోడియం రాజేశ్వరరావు, పద్దం ప్రభాకర్, కొంద్రు పద్మ, ఊకే పెద్దమ్మాయి పాల్గొన్నారు.



# దళితబంధు యూనిట్లను సద్వినియోగం చేసుకోవాలి

## – స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి

**ఖమ్మం, ఏప్రిల్ 20 (మనం బ్యూరో) :** దళితబంధు యూనిట్లను సద్వినియోగం చేసుకొని, సమర్ధవంతంగా నిర్వహించడం ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి అన్నారు. గురువారం అదనపు కలెక్టర్, శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ రాధిక గుప్తాతో కలిసి చింతకాని మండలం అనంతసాగర్ గ్రామంలో క్షేత్రస్థాయిలో లబ్ధిదారులు నిర్వహిస్తున్న కిరాణం, డైరీ, తదితర యూనిట్లను సందర్శించి, యూనిట్ల నిర్వహణ తీరును పరిశీలించారు. లబ్ధిదారులతో యూనిట్ల అభివృద్ధి, లాభాల గురించి అడిగి తెలుసుకున్నారు. యూనిట్ మంజూరుకు ముందు కుటుంబ పరిస్థితి, ఆదాయం, యూనిట్ మంజూరుతో నిర్వహణ ఆదాయం గురించి వివరాలు తెలుసుకున్నారు. అనుభవం ఉన్న యూనిట్లను ఎంచుకోవడం వల్ల నిర్వహణ సులభతరమయి మంచి ఆదాయం వస్తుందన్నారు. యూనిట్లతో ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు నలుగురికి ఉపాధి కల్పించాలన్నారు. దళితలందరూ ఆర్థికంగా బలోపేతం అవడం వల్ల తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని, చదువుతోనే సమాజంలో మంచి గౌరవం లభిస్తుందని ఆమె అన్నారు. తమకు కేటాయించిన యూనిట్లను తామే నిర్వహించుకోవాలని ప్రభుత్వ కల్పించిన గొప్ప అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవాలని, ఇతరు లీజుకు ఇవ్వడం వంటి చర్యలు చేయరాదని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎం.పి.డి.ఓ శ్రీనివాసరావు, ఎం.పి.ఓ రవీందర్, అధికారులు తదితరులుతదితరులు ఉన్నారు.



# మహిళా ఉద్యోగుల కోసం పిల్లల సంరక్షణ కేంద్రం

**ఖమ్మం, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :** ఉద్యోగినుల సౌకర్యార్థం ఐడిఓసిలో ఏర్పాటు చేసిన క్రచ్చే (పిల్లల సంరక్షణ కేంద్రం) ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మహిళా ఉద్యోగుల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్రచ్చే కేంద్రంలో చిన్న పిల్లల సంరక్షణకు అన్ని చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. మహిళా ఉద్యోగులు విధుల నిర్వహణకు ఇబ్బంది కలగకుండా వారి చిన్న పిల్లలను కార్యాలయమునకు రాగానే సంరక్షణ కేంద్రం క్రచ్చేలో సంరక్షకులకు అప్పగించి తమ విధులను సమర్ధవంతంగా ముగించుకొని, ఇంటికి వెళ్లెప్పుడు తిరిగి తీసుకొని వెళ్లవచ్చని ఆయన అన్నారు. క్రచే కేంద్రంలో పిల్లల ఆట వస్తువులు, వారి సంరక్షణకు సిబ్బందిని కేటాయించినట్లు కలెక్టర్ అన్నారు.



# మడుపల్లి విద్యార్థులకు ఎల్ఐసి అవార్డులు

**మధిర, ఏప్రిల్ 20 (మనం న్యూస్):** జడ్పిహెచ్ఎస్ మడుపల్లి పాఠశాల విద్యార్థులకు స్టూడెంట్స్ ఆఫ్ ద ఇయర్ అవార్డులను మధిర ఎల్ఐసి వారు గురువారం బహు కరించారు. హెచ్ఎం కె. పద్మావతి అధ్యక్షత జరిగిన కార్యక్రమానికి ఎల్ఐసి మధిర బ్రాంచ్ మేనేజర్ బి. ఆనంద రావు,అసిస్టెంట్ మేనేజర్ కిషోర్,ఏజెంట్ అప్పారావు ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదివి చక్కని కెరీర్ ఏర్పాటు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తోట నరసింహారావు,బూసా కోటేశ్వరావు,పి.కిషోర్, రా మిరెడ్డి,కె బాబురావు,టి. జ్యోతిర్మాయి,కె కృష్ణయ్య,బి చైతన్య,చిట్టిబాబు పాల్గొన్నారు.



# పలువురికి ఎమ్మెల్యే పరామర్శ

**ఏన్కూరు, ఏప్రిల్ 20 (మనం న్యూస్):** సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావును, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్యా లాలు నాయక్ కుమారుడు చందును వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్ పరామర్శించారు. గురువారం మండల పరిధిలోని గార్లఒడ్డు గ్రామంలో వారి ఇంటికి వెళ్లి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాణోత్ సురేష్ నాయక్, రైతు సమితి అధ్యక్షులు మేడా ధర్మారావు, ఏన్కూరు పట్టణ అధ్యక్షుడు ఈవూరి సైదులు, మండల నాయకులు భూక్యా చందులాల్ నాయక్, వినోద్ కుమార్, తడికమళ్ళ సాయి, ప్రసాద్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఇసన్నపల్లి నాగేశ్వరరావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.



# కేసీఆర్ శకం మొదలయ్యాకే తెలంగాణలో అభివృద్ధి

- ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వస్తాం
- 10 వార్డులో బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం
- ప్రభుత్వ విప్ రేగా కాంతారావు





**మణుగూరు, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని విజయనగరం గ్రామం సమ్మక్క సారక్క గుడి వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు నుండి పదవ వార్డు వరకు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆత్మీయ సమ్మేళనానికి ప్రతి వార్డు నుంచి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా రేగా కాంతారావు మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళనం అనేది రాజకీయ కోణంలో కాకుండా ప్రజలందరూ సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి పథకాలను ఇక్కడ నియోజకవర్గ మొత్తం తో పాటు కెసిఆర్ చొరవ తోనే మణుగూరు పట్టణాన్ని ఎంతో అందంగా తీర్చిదిద్దడం జరిగింది అని చెప్పారు. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు నుండి పదో వార్డు వరకు వచ్చిన ప్రజలకు బిఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ తలపెట్టిన ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కెసిఆర్ శకం మొదలయ్యాక వృద్ధాప్య పింఛన్లు దేశం మొత్తం మీద కూడా ఎవరు ఇవ్వలేని రెండు వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని అలాగే మిషన్ భగీరథ ద్వారా ఇంటింటి మంచినీరు ఇస్తున్నామని తెలియజేశారు. మనమందరం అంబేద్కర్ ఇచ్చినటువంటి ఓటు హక్కు ఎందుకు ప్రజలందరూ తెలుసుకోవాలని చెప్పారు. మన రాష్ట్రంలో ఒంటరి మహిళలు పడుతున్న ఇబ్బందులను చూసి సీఎం కేసీఆర్ ఒంటరి మహిళా పెన్షన్ను తలపెట్టారు. ఒకవైపు బిజెపిని విమర్శిస్తూ దేశంలో రెండు నడుస్తున్నాయి అని ఇద్దరు అమ్ముతున్నారు ఇద్దరు కొంటున్నారు ఘాటు వ్యాఖ్యలు చేశారు. మాజీ శాసనసభ్యులకు కూడా నాకు సిటే ముఖ్యం ప్రజలు కాదు అన్నట్లుగా ఆయన ఐదు సంవత్సరాలు పదవిలో ఉన్నప్పుడు తెల్లవారుగానే పోయి మళ్లీ అర్ధరాత్రి తర్వాత వచ్చేవారు తదుపరి ప్రజల సమస్యలను పట్టించుకునే వారే కాదు. ఇప్పుడు మనం అందరం టిఆర్ఎస్ నుండి బిఆర్ఎస్ అయ్యాక ఒక కుటుంబం అయ్యాం తెలియజేశారు. కెసిఆర్ చేసిన అభివృద్ధి పనులను దృష్టిలో ఉంచుకొని ఎన్నికల అప్పుడు వారు ఇచ్చే 200 రూపాయలకు అమ్ముకోకుండా అభివృద్ధిని ఆలోచించి ఓటు వేయాలని చెప్పారు. ఇంకా దళిత మందు విషయానికొస్తే ఆర్థిక అసమానతలు అతి తక్కువగా ఉన్నాయి కాబట్టి తొలి విడత వారికి దళిత బంధు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఇక ముచ్చటగా మూడోసారి తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని నెలకొల్పుతుంది అని తెలియజేశారు. తదుపరి 10500 దళిత కుటుంబాలు ఉన్నాయి అని అందరికీ దళిత బంధు వచ్చే లా నా బాధ్యత అని తెలియజేశారు. 15 సంవత్సరాల నుండి నా వెంబడి తిరుగుతున్న కార్యకర్తలకు మొదటి విడతలు అర్హులైన వారికి ముందుగా దళితుబంధ ఇవ్వడం జరిగిందని అన్నారు. రెండో విడతలు 500 మందికి అని అనుకుంటే 1100 మందికి దళిత బంధు ఇచ్చే విధంగా ప్రణాళిక తయారు చేశామని తెలియజేశారు. క్యాన్సర్ రక్తహీనత వివిధ రకాల జబ్బులతో బాధపడుతున్న వారికి నేనే స్వయంగా వెళ్లి దళిత బంధు ఇస్తానని తెలియజేశారు. షాపుల్లో పనిచేస్తున్న దళితులు , దళితవిద్యార్థులు నిరుద్యోగులకు కూడా రానున్న రోజుల్లో దళిత బంధు వారికి వర్తించే విధంగా చేస్తానని ఆయన అన్నారు. తదుపరి మణుగూరు పట్టణంలో జరగబోయే అభివృద్ధి పనుల గురించి రేగా కాంతారావు తెలియజేస్తూ పట్టణంలోని పూల మార్కెట్ నందు ప్రొఫెసర్ జయశంకర్ కాంస్య విగ్రహాన్ని నిర్మించి చుట్టూ వాటర్ ఫౌంటెన్ కూడా పెడతామని ఇంకా గాంధీ బొమ్మ సెంటర్ నందు ప్రధాన విక్రమమైన గాంధీ బొమ్మను తీసేసి ఆరడుగుల కాంస్య విగ్రహాన్ని నిర్మిస్తామని తెలియజేశారు నాయుడు కుంట నందు చుట్టూ మురికి నీరు రాకుండా చేసి చుట్టూ సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని మున్సిపాలిటీ కార్యాలయాన్ని తీసివేసి అక్కడ బతుకమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేసి పెద్ద పార్కును ఏర్పాటు చేస్తామని తెలియజేశారు బాపనుకుంటున్నందుకు చిల్డ్రన్స్ పార్క్. సీతమ్మ ప్రాజెక్టు నుండి ఒడగూడెం గోదావరి నీరు ఉండగా దాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని తెలియజేశారు. మణుగూరుకు పాలిటెక్నిక్ 32 కోట్ల వ్యయంతో కాలేజీ తీసుకువచ్చి కాలేజీ నందు 62 మంది స్టాఫ్ తో నిర్మిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి పోశం నరసింహారావు, మణుగూరు మండలాధ్యక్షులు ముత్యం బాబు, టౌన్ అధ్యక్షులు ఆడప అప్పారావు, వట్టం రాంబాబు, బొలిశెట్టి నవీన్, నుకారపు రమేష్, కో ఆప్షన్ సభ్యులు జావిద్, మిట్టపల్లి సాగర్ యాదవ్, బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి ఎన్ ఎన్ రాజు, యువజన నాయకులు తాళ్లపల్లి రాహుల్ గౌడ్, రవి, బిఆర్ఎస్ అనుబంధ సంస్థ ఓబీ కాంట్రాక్టర్ వర్కర్స్ యూనియన్ నాయకులు తురక రామకోటి,అశోక్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించాలి

### – తహసీల్దార్‌కు సీపీఎం ప్రతినిధి బృందం వినతి



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండలంలో ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం తిరుమలాయపాలెం తహసిల్దార్ పుల్లయ్య కు సిపిఎం ప్రతినిధి బృందం వినతి పత్రం అందజేశారు భక్త రామదాసు ప్రాజెక్టు ద్వారా చెరువులు నింపటానికి లింకు కాలువలు ఏర్పాటు చేయాలని, మండల కేంద్రంలో హాస్పటల్ అప్గ్రేడ్ అయిందని అంటూనే సరైన స్టాఫ్ల ఇవ్వకుండా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. సాదా బైనామా ద్వారా దరఖాస్తు చేసుకొని సంవత్సరాలు కావస్తోందని, వెంటనే పట్టా పుస్తకాలు ఇవ్వాలని కోరారు. మండల కేంద్రంలో పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని ఎండిఓ ఆఫీస్ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని దరఖాస్తు చేసుకున్న వారందరికీ కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొమ్మ శ్రీను, నాయకులు దాసరి మహేందర్ కొమ్ము నాగేశ్వరరావు బచ్చల కూరి రాములు ఉమేష్ రమేష్ వీరస్వామి వెంకటేశు సురేష్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

## సాయిబాబా ఆలయంలో హారతి అష్టోత్తర నామార్చన



**భద్రాచలం, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :** జూనియర్ కళాశాల సెంటర్లోని శ్రీ సాయిబాబా వారి మందిరంలో గురువారం ఉదయం బాబాకు అభిషేకం జరిపి నూతన వస్త్రాలు స్వర్ణ ఆభరణాలు అలంకరింప చేశారు. హారతి అష్టోత్తర నామార్చన జరిపారు.కీర్తిశేషులు చవ్వాకుల కృష్ణమూర్తి చంద్రావతి జ్ఞాపకార్థం వారి మనుమళ్లు ఆనంద కృష్ణ, నాగ సంతోష్ చంద్రశేఖర్ గురువారం అన్నదాన కార్యక్రమానికి 21,000 ఆలయ కోశాధికారి కుంచాల రమేష్ కు అందించారు.అన్నదానంలో వెయ్యి మంది పేదలు, భక్తులు పాల్గొన్నారని అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కాకరవాయిలో సిపిఐ ప్రజా పోరు యాత్ర



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండలం,కాకరవాయి గ్రామంలో సిపిఐ ప్రజాపోరు యాత్ర ఐదవ రోజు తతల బాలరాజు అధ్యక్షతన ప్రారంభించారు. ముందుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర కొబ్బరికాయలు కొట్టి అంబేద్కర్ నివాళులర్పించారు. అనంతరం సిపిఐ కార్యకర్తలతో బాగా హేమంతరావు, మహమ్మద్ మౌలానా, పోటు ప్రసాద్ లతో కలిసి ఆ గ్రామ కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి గ్రామ కూడలి వద్ద బాణసంచా కాల్చి సిపిఐ కార్యకర్తలు ప్రజాపోరు యాత్ర కి ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు భాగం హేమంతరావు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం బాబా సాహెబ్ హాయ్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగాన్ని విస్మరించి, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్,రాష్ట్ర కంట్రోల్ కమిటీ చైర్మన్ ఎస్ కే మౌలానా తదితరులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్అన్నం లింగారెడ్డి,ఏఐవైఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు కొలిశెట్టి వేణు,బూరగొమ్ముల సంపత్, భూక్యా శ్రావణ్,తవడబోయిన సైదులు,బండారు నారాయణ రెడ్డి,కొలిసెట్టి నర్సయ్య, గోపయ్య,వీరబోయిన మదు,నల్లగట్టు సామెలు,భూక్యా విజయ్,భూక్యా వీరస్వామి,దరావత్ శ్రీను, భూక్యా శ్రీను,అబ్బురాముల వెంకన్న,పెరుగు వీరయ్య,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ మారెళ్ళ మమత..

### – ఎస్సీ కాలనీలో సంపూర్ణంగా సిమెంట్ రోడ్లు..



**తల్లాడ, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :** అన్నారుగూడెం గ్రామపంచాయతీలో 12 లక్షల సిసిరోడ్లకు సర్పంచ్ మారెళ్ళ మమత గురువారం శంకుస్థాపన చేశారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో చర్చి నుండి సెంటర్ వరకు ప్రధాన రహదారి దగ్గర వైయస్సార్ కాలనీలో సిసిరోడ్లకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సంపూర్ణంగా సిసి రోడ్లను గ్రామంలో వేయటం జరిగిందన్నారు. గ్రామంలో ప్రతి లింకు రోడ్లను సిసిరోడ్లుగా మార్చాము అన్నారు డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక, నర్సరీ, రైతు వేదిక, జిల్లాలోనే పేరుగాంచిన గ్రామపంచాయతీ కార్యాలయంగా తీర్చిదిద్దామన్నారు. సర్పంచిగా గెలిచిన దగ్గర నుంచి ఇప్పటివరకు ఒక కోటి 30 లక్షలతో సిసిరోడ్లకే అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. మండలంలోని ఏ గ్రామంలో కూడా ఇంత అభివృద్ధి జరగ లేదన్నారు. రానున్న రోజుల్లో కూడా గ్రామాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని, మంచి చేసే వారిని ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ వేణు, నాయకులు తుమ్మలపల్లి రమేష్, పొన్నం కృష్ణయ్య, మారెళ్ళ మల్లికార్జునరావు, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, ముస్లీం మైనార్టీ సెల్ నాయకులు షేక్. యాకూబ్ పాషా, వార్డ్ మెంబర్ గొడ్ల కాటయ్య, గోవిందు సురేష్, వెంకటరత్నం, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కంటి వెలుగు సద్వినియోగం చేసుకోవాలి : మున్సిపల్ చైర్‌పర్సన్ లత



**మధిర, ఏప్రిల్ 20 (మనం న్యూస్):** మధిర మున్సిపాలిటీ పరిధిలో 11వ వార్డు నందుకంటి వెలుగు కార్యక్రమమును మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత , మునిసిపల్ కమీషనర్ రమాదేవి మరియు 11వ వార్డ్ కౌన్సిలర్ గద్దల మాధురి చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి కోరారు. ఈ కార్యక్రమం లో హెల్త్ సూపర్వైజర్, ఏ ఎన్ యం లు, ఆశ వర్కర్ లు, మెప్మా ఆర్పీ లు, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ అసోసియేషన్ అధ్యక్షులుగా ప్రశాంత్ (చెర్రీ) ఏకగ్రీవ ఎన్నిక..



**తల్లాడ, ఏప్రిల్ 20 (మనం న్యూస్):** తల్లాడ మండల ఫోటోగ్రఫీ అండ్ వీడియోగ్రఫీ అసోసియేషన్ అధ్యక్షులుగా తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన గొడ్ల ప్రశాంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అసోసియేషన్ జిల్లా నాయకుల ఆదేశాల మేరకు తల్లాడలో అసోసియేషన్ నూతన కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో అధ్యక్షులుగా గొడ్ల ప్రశాంత్ కార్యదర్శిగా శీలం కరుణాకర్ రెడ్డి కోశాధికారిగా సూరిబాబులను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా అధ్యక్షులు ప్రశాంత్ మాట్లాడుతూ మండలంలో ఫోటో వీడియోగ్రఫీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం నుండి ఫోటోగ్రాఫర్ల డబల్ బెడ్రూం ఇల్లు ఇళ్ల స్థలాలు రుణాలు మంజూరు చేయాలని కోరారు. తనపై నమ్మకం ఉంచి ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## పొంగులేటిపై వ్యక్తిగత విమర్శలు మానుకోవాలి

### – మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వా విజయ్‌బాబు

**సత్తుపల్లి, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :** గత ఎన్నికల్లో టిడిపి పార్టీ నుంచి గెలిచి టిడిపి పార్టీ జిల్లాలో భూస్థాపితం చేసింది వాస్తవం కాదా అని ఖమ్మం జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వ విజయ్ బాబు గురువారం సాయంత్రం సిద్ధారం రోడ్డు నందుగల ఎమ్మార్ హబ్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, స్థానిక శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ప్రశ్నించారు, నిన్న కల్లూరు మండలం చెన్నూరు గ్రామంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనం లో ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీ గేటు తాకనీయను అని అంటే దాని అర్థం తెలియని కొందరు, అసెంబ్లీ గేటు దగ్గర వాచ్మెన్ ఉద్యోగం చేస్తావని అవహేళన చేసి మాట్లాడుతున్నారు, గతంలో ఆయన ఎమ్మెల్సీ కాకముందు అమెరికాలో అదే ఉద్యోగం చేసినారేమో అని ఆయన అన్నారు, ఖమ్మం జిల్లాలో ఒకే వ్యక్తికి రెండు పదవులు ఎట్లా వచ్చినాయో ప్రజలకు వివరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు, ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యులు తోపాటు బీఆర్ఎస్ నాయకులు వ్యక్తిగత విమర్శలను మానుకోవాలని హితవు పలికారు, అనంతరం తల్లాడ మండలం గొల్లగూడెం సర్పంచ్ నారపోగు వెంకటేశ్వర్లు (వెంకట్ )మాట్లాడుతూ, జిల్లాలో టిఆర్ఎస్ నాయకులు ధన రాజకీయ మొదలైందని మాట్లాడుతున్నారు, స్థానిక ఎంపీటీసీ జడ్పిటిసి సభ్యులను ఎమ్మెల్సీ ఎన్నికల కోసం గోవా తరలించి వారికి ఎవరెవరికి ఎంతెంత మొట్ట చెప్పారు ఆ డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయో ఎవరు ధన రాజకీయం చేస్తున్నారు ప్రజలకు తెలుసా అని, త్వరలోనే వారికి ప్రజలే బుద్ధి చెబుతారని, ఈ సందర్భంగా ఆయన అన్నారు, స్థానిక శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్యా , పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని గత సర్పంచి ఎన్నికల్లో ఎంపీటీసీ, జడ్పిటిసి, మున్సిపల్ , పొంగులేటీ ఎన్నికల్లో ఉపయోగించుకొని ఇది వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు, ఈ కార్యక్రమంలో, మందపాటి ముత్తారెడ్డి గౌరి గూడెం సర్పంచ్, తోట గణేష్, సాయిలు, మందపాటి రవీందర్ రెడ్డి, నాని, పొంగులేటీ వర్గం అభిమానులు పాల్గొన్నారు,......

## బీసీ కార్పొరేషన్ రుణాలు తక్షణమే విడుదల చేయాలి

### – ఖమ్మం ఉమ్మడి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పిండిప్రోలు రామమూర్తి



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం గ్రామంలోని ఫంక్షన్ హాల్ లో బీసీల హక్కులపై వారికి రావాల్సిన సంక్షేమ పథకాలపై బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు మేకల సైదులు యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి జాతీయ ఉమ్మడి ఖమ్మం జిల్లా సంక్షేమ సంఘం అధ్యక్షులు పిండిప్రోలు రామమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం బీసీల పట్ల నిర్లక్ష్యల ధోరణి పాటిస్తుందని వారికి రావాల్సిన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టకుండా చిన్న చూపు చూస్తుందని ఆయన అన్నారు. బీసీ కార్పొరేషన్ రుణాలు,బీసీ బందు పథకం ప్రవేశపెట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అసెంబ్లీలో బీసీ ఎంబీసీ బడ్జెట్ కేటాయిస్తున్నారే తప్ప నిధులు విడుదల చేయడం లేదని అన్నారు.2015– 16వ సంవత్సరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నిరుద్యోగ యువతీ యువకులు 17 వేల మంది ఎదురుచూస్తున్నారని,2018 ఎన్నికల ముందు 50వేల రూపాయలు రుణాలు ఇచ్చి అధికారంలోకి రాగానే చేతులు దులుపుకున్నదని ఆయన విమర్శించారు. యాదవులకు గొర్ల పంపిణీ చేయాలని, పద్మశాలి కులస్తులకు సబ్సిడీలో నువ్వులు పంపిణీ చేయాలని, గౌడ కులస్తులకు పూర్తి వసతులు కల్పించాలని ఆయన అన్నారు. బీసీలలో సంచార జాతులు ఉన్నాయని వారికి కూడా బీసీ కార్పొరేషన్ రుణాలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ విద్యార్థులకు కేజీ టు పీజీ ఉచిత విద్య అన్న ముఖ్యమంత్రి మాటలు మాటలకే పరిమితం అయ్యాయే తప్ప బీసీలకు చేసింది ఏమీ లేదని ఆయన అన్నారు. తక్షణమే బీసీ విద్యార్థులకు ఉచిత విద్యతోపాటు ఎస్సీ ఎస్టీ ముస్లిం మైనార్టీలకు ఇచ్చిన విధంగా బీసీలకు కూడా ఫీజు రియంబర్స్మెంట్ కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయ పాలెం డివిజన్ అధ్యక్షులు గుండా గోవర్ధన్, డివిజన్ కార్యదర్శి అన్న బత్తుల కృష్ణ,ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు పడిసిన బోయిన రమేష్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు లగిశెట్టి మహేష్, యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాసాని బ్రహ్మం, ఖమ్మం నగర అధ్యక్షులు గద్దె వెంకటరామయ్య పాల్గొన్నారు.



## వైద్య వృత్తిలో రాణిస్తున్న రిషికేష్

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :** గ్రామీణ ప్రాంతంలో చదివిన కటకం రిషికేష్ వైద్య వృత్తిలో రాణిస్తున్నాడు మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన కటకం రాజయ్య మనవడు క టకం శంకర్ పద్మ దంపతుల కుమారుడు అయిన కటకం రుషికేష్ దమ్మాయిగూడెం శ్రీ సరస్వతి విద్యాలయంలో 8వ తరగతి వరకు ఖమ్మం ప్రగతి మోడల్ స్కూల్లో పదో తరగతి వరకు ఇంటర్ నారాయణ కాలేజీ విజయవాడ విద్యనభ్యసించి ఎంసెట్ మెడికల్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ ఉమ్మడి రాష్ట్రంలో అత్యంత ప్రతిభ కనబరిచి ఎంబీబీఎస్ సీటు ప్రతిమ మెడికల్ కాలేజ్ కరీంనగర్ లో సాధించి 2011 2017 లో ఎంబిబిఎస్ పూర్తి అయింది 2018 2019 వరకు ఆర్మీ మెడికల్ డిపార్ట్మెంట్లో కొంతకాలం పాటు ఉద్యమం చేశాడు పీజీ విద్య కోసం ఆర్మీ మెడికల్ డిపార్ట్మెంట్లో ఉద్యోగం వదిలేసి 2020 పీజీ ఆల్ ఇండియా మెడికల్ ఎంట్రెన్స్ టెస్ట్ రాసి డిఎన్బి యూనివర్సిటీ పీజీ సీటు సాధించి ప్రస్తుతం పిజీ కాలేజ్ ఉత్తర ప్రదేశ్ లోని రోహిల్ కాండ్ మెడికల్ కాలేజీలో ఎండి చెస్ట్ ఆల్మ నాల జీ పీజీ గా పూర్తి కావస్తున్నది రిషికేష్ తాత రాజయ్య తండ్రి కటకం శంకర్ ఆర్ఎంపి డబ్ల్యూ ఏ జిల్లా నాయకులుగా ఉంటూ సిపిఎం పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నాడు మూడు తరాల నుండి గ్రామీణ ప్రాంత వైద్య వృత్తి నే కొనసాగిస్తుండడం విశేషం గ్రామీణ ప్రాంతంలో చదువుతున్న విద్యార్థులు అతన్ని ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన కోరారు.

## స్థలం ఉన్నవారికి రూ. 10 లక్షలు ఇవ్వాలి

### – సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా డిమాండ్



**తల్లాడ, ఏప్రిల్ 20 (మనం న్యూస్):** తల్లాడ మండలంలో ఉన్న అన్ని గ్రామపంచాయతీలో సొంత జాగా లేని వారికి ఇళ్ళ స్థలాలు ఇవ్వాలి, మరియు స్వంత జాగా వున్న వారికి నిర్మాణం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేరో 5. లక్షల రూపాయలు అంటే 10 లక్షల రూపాయలు ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్య కార్యవర్గ సభ్యులు ఎస్కే లాల్మియా డిమాండ్ చేశారు.సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తల్లాడ పట్టణంలో ఎంఆర్ఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిమాండ్స్ తో కూడినవినతి పత్రం తాసిల్దార్ గంటా శ్రీలతకుఅందజేశారు.మండలంలో ని అన్ని గ్రామాలలో ఉండటానికి ఇల్లు లేక ఇల్లు నిర్మించుకోవడానికి స్థలాలు లేక పేద రైతులు వ్యవసాయ కార్మికులు అనేకమంది గిరిజనులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న వారికి 10లక్షలు ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఇల్లు నిర్మించుకోవడానికి స్థలాలు లేని వారికి ప్రభుత్వం వెంటనే వారు ఇంటి నిర్మాణానికి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పేదవాళ్లు బ్రతకటం కష్టంగా వుంది. తినటానికి తిండి, కట్టు కోవటానికి బట్ట, వుండటానికి ఇళ్ళు లాంటి కనీస సౌకర్యాల కోసం కట కట లాడాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రొద్దస్తమానం రెక్కలు ముక్కలు చేసుకొని నాలుగు రాళ్లు సంపాదించుకొని, కలో, గండోత్రాగి పొట్ట పోసుకొనే బడుగుజీవులకు నిలువనీడ లేని పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఇలాంటి వారి కోసం ఇళ్ళ స్థలాలు ఇవ్వాలి, మరియు స్వంత జాగా వున్న వారికి నిర్మాణం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేరో 5. లక్షల రూపాయలు అంటే 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, ఇంటర్, డిగ్రీ, పీజీలు చేసిన నిరుద్యోగ యువకులకు నెలకు పదివేల నిరుద్యోగ భృతి ఇవ్వాలని, రేషన్ దుకాణాల ద్వారా సన్నజబియ్యంతో పాటు 12 రకాల నిత్యవసర సరుకులను ఉచితంగా సప్లై చేయాలని, వంట గ్యాస్ 50% సబ్సిడీ కింద ఇవ్వాలని లేని పక్షంలో 24న రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో ప్రదర్శనలు, ధర్నాలు నిర్వహించి ప్రభుత్వం మెడలు వంచి ప్రజా సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సి పి ఐ యంఎల్ ప్రజాపంథా తల్లాడ మండల సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు కార్యవర్గ సభ్యులు జి పుల్లమ్మ జి వీరభద్రం జాన్మియా. ఐ ఎఫ్ టి యు నాయకులు సిహెచ్ రవి, కిసిందరావు నాగేశ్వరరావు నరసింహారావు ఉపేందర్ రెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు

# మతోన్మాద బిజెపిని తరిమికొడదాం

### – బిజెపి పాలిత ప్రభుత్వాల్లో విధ్వంసమే తప్ప అభివృద్ధి శూన్యం
### – సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు



**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :** మానవాళికి పెను ప్రమాదంగా పరిణమిస్తున్న బిజెపిని తరిమి కొట్టి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం ఖమ్మం రూరల్ మండలంలోని రామన్నపేట, కామంచికల్ ,దారేడు, పడమటి తండా గ్రామాల్లో ప్రజాపోరు యాత్ర కొనసాగింది. తొలుత ఆయా గ్రామాల్లోకి వచ్చిన యాత్రకు సిపిఐ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి యాత్ర కొనసాగా మార్గమధ్యలో గల సిపిఐ సీనియర్ నాయకులు హనుమంతు కృష్ణయ్య, మాదాల వీరభద్రం స్తూపాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భాగం మాట్లాడుతూ... బిజెపి కేవలం మతచిచ్చుని ప్రేరేపించడానికి పాలన చేస్తూ మహిళలు ,దళితులు, ముస్లింలను అణిచివేయడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. దేశంలో అన్నదమ్ము లాంటి ప్రజల మధ్య మతవిద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకుంటుందని దుయ్యబట్టారు. దేశ సంపదను కొల్లగొడుతూ ఆదాని, అంబానీ వంటి కార్పొరేట్లకు కట్టబెట్టడమే కాకుండా వారి అప్పులకు పెద్ద ఎత్తున సబ్సిడీలను కూడా ఇస్తుందన్నారు. ఎన్నికలకు ముందు నల్లధనం వెనక్కి తీసుకొస్తామని, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ప్రధాని నరేంద్ర మోడీ ప్రగల్బాలు పలికి ప్రజలను మోసం చేశారన్నారు. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత అధికార దర్పంతో ప్రభుత్వాలను కూల్చే పనిలో నిమగ్నం అయ్యారని ఆరోపించారు. ఖమ్మం జిల్లా సిపిఐ కార్యదర్శి పోటు ప్రసాద్ మాట్లాడుతూ...అభివృద్ధి అనే మాటను గాలికొదిలేసి అమ్ముకోవడం ,దోచుకోవడం ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేయడం పనిలోనే బిజెపి పాలన కొనసాగుతుందని ఆరోపించారు. బిజెపి పాలిత ప్రభుత్వాల్లో విధ్వంసమే తప్ప అభివృద్ధి ఎక్కడా లేదని మతోన్మాద పిచ్చి లేపుతూ దాడులు చేయడమే వారి పనన్నారు. మోడీ అరాచక పాలన ప్రశ్నించిన వారిపై ఈ డి , సి బి ఐ వంటి దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతున్నారని ధ్వజమెత్తారు. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలోనూ అరాచకాలను పెంచి పోషించాలని చూస్తున్న బిజెపికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. కేవలం మోడీ పాలన దేశ సంపదను దోచుకుంటున్న కార్పొరేట్ల కనుసనల్లోనే నడుస్తుందన్నారు. ఇది చాలా ప్రమాదకరమని దీనిని ప్రజలు గుర్తించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. బిజెపి చెర నుండి దేశాన్ని కాపాడడం కోసం సిపిఐ జాతీయ సమితి ప్రజాపోరు యాత్రను సంకల్పించింది అన్నారు. అందులో భాగంగానే గ్రామాలలో తిరుగుతూ ప్రజలను చైతన్య పరుస్తున్నట్టు పేర్కొన్నారు. బిజెపిని నిలువరించడం నినాదంగా కాకుండా ఉద్యమంగా తీసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సిద్ధినేని కర్ణ కుమార్ ఏపూరి లతా దేవి, ఖమ్మం జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి సింగు నరసింహారావు, రావి శివరామకృష్ణ ,సిహెచ్ సీతామాలక్ష్మి, పోటు కళావతి , జిల్లా సమితి సభ్యులు పుచ్చకాయల కమలాకర్ ఓరుగంటి శేషగిరి యడ్లపల్లి శంకరయ్య బోజడ్ల సూర్యం, బోడ వీరన్న, పాలేరు నియోజకవర్గ నాయకులు కలింగ మోహన్ రావు, నువ్వుల మోహన్రావు, బొప్పి గాంధీ, షేక్ షాహిన్ , సిపిఐ సీనియర్ నాయకులు మేదరమట్ల వెంకట నరసయ్య ,ఏవైఎఫ్ జిల్లా నాయకులు ఉసికల రవి , వెంకటకృష్ణ, మండల సమితి సభ్యులు వెంపటి సురేందర్ రామిడి రమేష్, ఉపేందర్, కళింగ ఉప్పమ్మ, గంధ్ర లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# కార్మికశాఖ ద్వారా రిజిస్టరు చేసుకున్న కార్మికులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి

### – జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 20 (మనం ప్రతినిధి) :** భవన మరియు ఇతర నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ మండలి, కార్మికశాఖ ద్వారా రిజిస్టరు చేసుకున్న కార్మికులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహణపై కార్మిక శాఖ తయారు చేయబడిన సంపూర్ణ ఆరోగ్య పరీక్షలు కరపత్రాన్ని ఐడిఓసి కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల ఆరోగ్య పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. జిల్లాలో ప్రతి గ్రామంలో ఆరోగ్య పరీక్షల క్యాంపులు జరుగుతున్నాయని, ప్రత్యేకంగా కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని మే 1, 2, 3 తేదీలలో ప్రత్యేక క్యాంపులు నిర్వహించుటకు చర్యలు చేపట్టాలని ఆయన కార్మిక అధికారులను ఆదేశించారు. కార్మికులు అరోగ్య పరీక్షలు చేయించుకోవడం చాలా ముఖ్యమని ఏ ఒక్కరిని వదలకుండా ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు చేపించాలని ఆయన చెప్పారు. కార్మికులకు ఆరోగ్యకరమైన మరియు సురక్షితమైన పని విధానాల గురించి సంపూర్ణంగా తెలియదు కాబట్టి నిర్మాణ రంగ కార్మికులు వివిధ పనిసంబంధ ప్రమాదాలకు గురవుతుంటారని అలాంటి వారి ఆరోగ్య పరిరక్షణ అత్యంత అవసరమని చెప్పారు. కార్మికులు పని చేసేచోట భౌతిక, రసాయనిక, జైవిక, మానసిక, సామాజిక అపాయాలు ఉంటాయని వాటన్నిటి నుండి కార్మికులకు అవగాహన కొరకు ఆరోగ్య పరీక్షలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనేక మంది కార్మికులు నిర్మాణ రంగ కార్మికులు కండరాల, ఎముకలు, వినికడి తదితర అనారోగ్యాలకు గురవుతుంటారని వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం ఆరోగ్య పరీక్షల చేపట్టినట్లు చెప్పారు. చర్మ మరియు శ్వాస కోశ సంబంధ వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి వైద్య సేవలు అందించనున్నట్లు ఆయన చెప్పారు. ఎప్పటికప్పుడు అరోగ్య పరీక్షలు చేయించుకోవడం వల్ల తొలి దశలోనే వ్యాధిని గుర్తించడం ద్వారా దీర్ఘకాలిక వ్యాధులను కనిపెట్టడానికి, తమ ఉపాధి సామర్థ్యాన్ని పెంపొందించు కోవడానికి అలగ్వ తమ సంపాదనలో వైద్య ఖర్చులు తగ్గించుకునేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. తద్వారా ఆరోగ్యంతో పాటు వైద్య ఖర్చులు పరిరక్షించుకోవడానికి ముందస్తు చర్యలు తీసుకోగలుగుతారని చెప్పారు. ముందస్తు ఆరోగ్య పరీక్షలు నిర్వహణ వల్ల ప్రయోజనాలు:- వ్యాధిని ముందుగానే కనిపెట్టవచ్చుని, అధునాతన వైద్య చికిత్సల కోసం సులభంగా ఆసుపత్రిలో చేరవచ్చని, పనిచేసే చోట ఉత్పాదకత పెరుగుతుందని, మెరుగైన జీవితం కోసం ఆరోగ్య సంరక్షణ మరియు క్షేమం సులభంగా పొందవచ్చని, 50 కి పైగా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. వైద్య పరీక్షలు చేపించుకోవడానికి కార్మికులు తమ ఆధార్ కార్డు, కార్మిక శాఖ జారీ చేసిన నిర్మాణ రంగ గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్మిక కమిషనర్ షర్ఫుద్దీన్, సి.ఎస్.సి హెల్త్ కేర్ జిల్లా కో ఆర్డినేటర్ షేక్ అక్బర్ అలీ, సి.ఎస్.సి. హెల్త్ కేర్ క్యాంప్ కో ఆర్డినేటర్ జి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ, సర్పంచ్



**తల్లాడ, ఏప్రిల్ 20 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని మండల పరిధిలోని రామనజవరం గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం గ్రామ సర్పంచ్ శీలం కోటిరెడ్డి అధ్యక్షతన చేపట్టారు ఈ కార్యక్రమానికి ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై సర్పంచ్ కోటిరెడ్డితో కలిసి ప్రారంభించారు సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రజల కోసం సంక్షేమ అభివృద్ధి కోసం ఎన్నో పథకాలను రూపొందించి విజయవంతంగా అమలు చేయడం జరుగుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించాలనే సంకల్పంతో వైద్యరంగంలో ఎన్నో మార్పులు తీసుకురావడం జరిగింది అని మారుమూల గ్రామాలలో సైతం నాణ్యమైన ఉచిత వైద్య సేవలను అందించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా ప్రతి గ్రామంలో నిపుణులు అయిన నేత్ర వైద్యుల సహకారంతో విజయవంతంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ నెల 20 వ తారీకు నుండి 27 వ తారీకు వరకు జరుగుకంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియం చేసుకోవాలని గ్రామ ప్రజలను వారు కోరారు. ఈకార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దుగ్గిదేవర వెంకటలాల్,నాయకులు బద్దం కోటిరెడ్డి,జి.వి.ఆర్ వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి కటికి శ్రీనివాసరావు,ఆశ వర్కర్,అంగన్వాడి టీచర్,గ్రామ దీపిక,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ..

### – అహ్మద్ జ్ఞాపకార్థం రూ.1.50 లక్షలతో తోఫా అందించిన బీజాన్ బీ



**తల్లాడ, ఏప్రిల్ 20 (మనం న్యూస్):** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని తల్లాడలో ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. తల్లాడ పట్టణానికి చెందిన షేక్. అహ్మద్ జ్ఞాపకార్థం ఆయన కుమారులు, కూతురు 1.50 లక్షలతో అందించిన 350 రంజాన్ తోఫా ప్యాకెట్లను ఆయన సతీమణి షేక్. బీజాన్ బీ చేతులమీదుగా పంపిణీచేశారు. తల్లాడ, ఎన్టీఆర్ నగర్ కాలనీ, నారాయణపురం, మల్లవరం గ్రామాల్లోని ముస్లింలకు వీటిని అందించారు. ఈ సందర్భంగా బీజాన్ బీ మాట్లాడుతూ తన భర్త జ్ఞాపకార్థం ప్రతి ఏటా తల్లాడలో ముస్లింలకు వీటిని పంపిణీ చేస్తున్నామని, అందులో భాగంగా ఏడాది కూడా అందించామని తెలిపారు. గత ఏడాది 250 ప్యాకెట్లు ఇస్తే ఈ ఏడాది ఆదనంగా మరో 100 కలిపి 350 పంపిణీ చేసినట్లు తెలిపారు. ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని సూచించారు. రానున్న రోజుల్లో అహ్మద్ జ్ఞాపకార్థం చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కుమారులు షేక్. అక్బర్, బహదూర్, బహర్లి, ఖదీర్, కూతురు నస్రీన్, మనవళ్లు, మనవరాల్లుతో పాటు మండల కోఆప్షన్ సభ్యులు షేక్. ఈసూబ్, ముస్లిం మత పెద్దలు గాలిబ్, మదార్, అన్వర్, జానీ, బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు..

**కరకగూడెం, ఏప్రిల్ 20 (మనం న్యూస్):** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు కరకగూడెం మండల కోఆర్డినేటర్ సిరిశెట్టి కమలాకర్ రాష్ట్ర నాయకులు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రోగులకు పండ్లు పాలు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. భావితరాలకు భరోసా విజన్ కలిగిన నాయకుడు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి పదంలో తీసుకెళ్లిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు నిర్వహించడం తమకెంత ఆనందంగా ఉందని వారన్నారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిరి శెట్టి సాయి తేజ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## గొల్లగూడెం ఉపసర్పంచ్‌ని ఓదార్చిన బిఆర్ఎస్ నాయకులు

**కరకగూడెం, ఏప్రిల్ 20 (మనం న్యూస్):** మండల పరిధిలోని సమత్ మోతే గొల్లగూడెం గ్రామ పంచాయతి ఉపసర్పంచ్ చేను.సాంబయ్య తల్లి చేను ఎల్లమ్మ గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు విషయం తెలుసుకున్న కరకగూడెం



మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల. సోమయ్య నాయకులు వారి నివాసానికి వెళ్లి పరామర్శించి ఓదార్చారు.అనంతరం వారు మాట్లాడుతూ అన్ని విధాలుగా అండగా ఉంటామని, అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రేగా. సత్యనారాయణ,ఆత్మ కమిటీ డైరెక్టర్ కొంపల్లి పెద రామలింగం, యువత్ ప్రెసిడెంట్ గుడ్ల.రంజిత్ కుమార్,బిఅర్ఎస్ పార్టీ గ్రామ కమిటి అధ్యక్షులు మల్కం. వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇర్పా. సత్యం, బట్టా.బిక్షపతి, ఇర్పా. నాగేశ్వరరావు, ముదురుకొళ్ళ.సారంగ పాణి,మోడెం.అంజయ్య పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి

**కల్లూరు, ఏప్రిల్ 20 (మనం న్యూస్):** మండలంలో లింగాల గ్రామపంచాయతీ నందు గ్రామ సర్పంచ్ దేవరపల్లి అరుణ నాగ ప్రసాద్ సమక్షంలో ముఖ్య అతిథులుగా ఎంపీపీ బీరవల్లి రఘు, జడ్పీటిసి కట్ట అజయ్



బాబు పాల్గొని వైద్య బృందం పర్యవేక్షణలో కంటి వెలుగు కార్యక్రమం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని గ్రామ ప్రజలను కోరారు. అందత్వ నివారణ కెసిఆర్ లక్ష్యమని, కంటి వెలుగు ఇంటికి వెలుగని, గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవికుమార్, వీరస్వామి, ఉప సర్పంచ్ రమాదేవి,సొసైటీ డైరెక్టర్ దేవరపల్లి భాస్కరరావు, గ్రామ కార్యదర్శి రాంబాబు , వైద్యులు తపబసుం సాకేత్ , పర్యవేక్షకులు శ్రీకర్ ,గ్రామ ప్రముఖులు నాగప్రసాద్, మాజీ ఎంపిటిసి వేము కృష్ణ, ఏఎన్ఎం ,ఆశ, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మండలంలో పొంగులేటి పర్యటన

**ఎర్రుపాలెం, ఏప్రిల్ 20 ( మనం న్యూస్):** మండల పరిధిలోని రేమిడిచర్ల గ్రామం లో ఇటీవల మరిణించిన మొండెద్దుల శ్రీనివాస్ రావు పెద్ద కుమారుడు వెంకట్రావు రోజు (మెతుకు) కార్యక్రమం లో పాల్గొని వెంకట్రావు చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి తనవంతుగా ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ



కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ పెద్దలు అయిలూరి వెంకటేశ్వర రెడ్డి ,జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబు స్థానిక సర్పంచ్ పురుషోత్తం రాజు , ఎంపీటీసీ వెంకయ్య అప్పమ్మ , అంకసాల శ్రీనివాస్ రావు, శీలం వెంకట్రామిరెడ్డి,లక్కిరెడ్డి నర్సిరెడ్డి, గుండ్ల రత్న బాబు, కొప్పుర్తి ఆదిరెడ్డి , కొల్లు శ్రీనివాస్ రావు,కొల్లు గాంధీ గారు, శీలం జనార్ధన్ రెడ్డి, వెన్నుపూస కృష్ణ రెడ్డి, రామకృష్ణ రెడ్డి,కొత్తపాలెం సర్పంచ్ నాగమణి, కత్తి రవి, ప్రశాంత్, నాని, గంటా వెంకటేశ్వర రావు, యన్నం కోటేశ్వరరావు,యర్రగుంట రమేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## వివోఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలి...

### – కాంగ్రెస్ పార్టీ నాయకులు ధారబోయిన రమేష్

**అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 20 (మనం న్యూస్):** మండల కేంద్రంలో వివోఏ లా నిరవదిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ధారబోయిన రమేష్ గురువారం మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ... ఐకెపి వివోఏ లను స్కేర్ ఉద్యోగులుగా గుర్తించి, భద్రత కార్డులను, కనీస వేతనం 26000 రూపాయలు వేతనాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం వివోఏ ల సమస్యలను టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీఎల్పీ నాయకులు బట్టి విక్రమార్క, కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు పోదాం వీరయ్య దృష్టికి తీసుకెళ్తానని వివోఏ సమస్యలను పరిష్కరించడానికి కాంగ్రెస్ పార్టీ మద్దతు ఎల్లవేళలా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా పుల్లయ్య, దోసపాటి రాంబాబు, తాటి రామచంద్రరావు, కుంజా బుచ్చమ్మ, భూక్య చెన్నారావు, వివోఏ లు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నియమ నిబంధనలకు కట్టుబడి ఉంటాం

### – నూతనంగా ఎన్నికైన బిఅర్ఎస్ గ్రామకమిటి అధ్యక్ష, వర్కింగ్ ప్రెడెంట్

**కరకగూడెం, ఏప్రిల్ 20 (మనం న్యూస్):** మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామంలో గురువారం నూతనంగా బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటి అధ్యక్ష,వర్కింగ్ ప్రెసిడెంట్ లను మండల కమిటీ అధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మల్కం.వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇర్ప సత్యం మన్యం న్యూస్ తో మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో సైనికుల పనిచేస్తూ పార్టీ నియమ, నిబంధనలు పాటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూస్తామని అలాగే విస్తృతంగా ప్రచారం చేయడంలో ముందుంటామని తెలిపారు. అనంతరం మండల అధ్యక్షులు రావుల సోమయ్య మాట్లాడుతూ గతంలో ఉన్న గ్రామ కమిటీ అధ్యక్షుడు పార్టీ కార్యక్రమాలకు వ్యతిరేకంగా పనిచేస్తుండటంతో ఆయనను తొలగించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇర్పా.విజయ్ కుమార్,బూర్గంపాడు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఉపాధ్యక్షులు కొమరం.



రాంబాబు, మండల బిఅర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బుడగం.రాము అత్మ కమిటి డైరెక్టర్ కొంపెల్లి పెద్ద రామలింగం,సీనియర్ నాయకులు రేగా.సత్యనారాయణ, బుత్ కమిటీ ఇంచార్జీ సుతారి.నాగేశ్వరరావు, యూత్ ప్రెసిడెంట్ గుడ్ల. రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ జేఏసీ నియోజకవర్గ కన్వీనర్ పాగర్తి నియామకం

**నేలకొండపల్లి, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :** బీసీ జేఏసీ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ గా పాగర్తి సుధాకర్ను నియమించారు గురువారం నేలకొండపల్లి మండల కేంద్రంలో బీసీ జేఏసీ పాలేరు నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం పాగర్తి సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన బీసీ జేఏసీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పాల్వంచ రామారావు మాట్లాడుతూ చట్ట సభలో బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని, బీసీలకు బీసీ బందు ప్రకటించాలని, వచ్చే ఎన్నికల్లో పాలేరు నుండి ఏ రాజకీయ పార్టీ అయినా బీసీలకు సిటు కేటాయించాలని, జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో బీసీ భవనం ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేశారు. బీసీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ గా






నేలకొండపల్లి మండలం కొత్త కొత్తూరు గ్రామానికి చెందిన పాగర్తి సుధాకర్ ను నియమించడం జరిగింది. ఈ సమావేశంలో బీసీ సంఘం నియోజకవర్గ నాయకులు అన్నారపు రాములు, మారిశెట్టి వెంకటేశ్వర్లు, సత్యనపల్లి రాము, తోగటి నాగచారి, రామవరపు నాగరాజు, పంతగి నర్సింహారావు, బండి బ్రహ్మం,గోపీ, క్రాంతి, శ్రీను,వెంకటాచారి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రక్షా హాస్పిటల్ ఆధ్వర్యంలో హెల్త్ కార్డులు పంపిణీ

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :** కీర్తిశేషులు పిండిప్రోలు సర్పంచ్ ఎంపీటీసీగా 35 సంవత్సరాలు పరిపాలన కొనసాగించి శ్రీ రక్షా హాస్పిటల్ యజమాన్యంతో అన్యోన్యంతో ఉండడంతో శ్రీరక్ష హాస్పిటల్ మేనేజర్ జి వెంకటేశ్వర్లు మెడికల్ సూపర్డెంట్ ఏడుకొండలు ఆధ్వర్యంలో గురువారం పిండిప్రోలు గ్రామంలో రాయల నాగేశ్వరరావు ఆరోగ్య భద్రత హెల్త్ కార్డులు పంపిణీ చేశారు హెల్త్ కార్డులు తీసుకున్న వారందరూ మా ఆసుపత్రికి వచ్చినట్లయితే ల్యాబ్ టెస్టులు ఫ్రీగా చేపడతాయని అర్ధరాత్రి అయినా ఎల్లవేళలా హాస్పిటల్ మా హాస్పిటల్ కి ఫోన్ చేస్తే ఫ్రీగా ఎటువంటి చార్జీలు లేకుండా అంబులెన్స్ పంపిస్తామని రోగులకు ఎటువంటి ఫీజు లేకుండా కన్సల్టింగ్ కలదని పిండిప్రోలు గ్రామ ప్రజలందరూ మా వైద్య సేవలను తీసుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో శ్రీ రక్ష మెడికల్ సూపర్డెంట్ ఏడుకొండలు సిపిఐ ఎంఎల్ ప్రజాపందా మండల కార్యదర్శి కమ్మ కోమటి నాగేశ్వరరావు పిండిప్రోలు గ్రామ



సర్పంచి నామప్రసాద్ ఉపసర్పంచి గోపోజి ఆశీర్వాదం పిండి ప్రోలు ఎంపిటిసి పులిగుజ్జు వెంకటేశ్వర్లు స్వాతంత్ర సమరయోధుడు తాతా కృష్ణమయ్య సిపిఎంఎల్ ప్రజాపంద గ్రామ శాఖ కార్యదర్శి పులిగుజ్జు వెంకటస్వామి పివైఎల్ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు పరికపల్లి మధు గోకినపల్లి బోస్ తదితరులు పాల్గొన్నారు.

## సురక్షితమైన ప్రయాణం ఆర్టీసీ బస్సులతోనే సాధ్యం

**మధిర, ఏప్రిల్ 20 (మనం న్యూస్):** ప్రజలను ఆర్టీసికి మరింత చేరువ చేసేందుకు మధిర డిపో మేనేజర్ దేవదానం గురువారం రాయపట్నం గ్రామం లో ప్రజల వద్దకు ఆర్టీసి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ ప్రైవేటు వాహనాలలో ప్రయాణం చాలా ప్రమాదకరం అని ఆర్టీసి బస్సులలో ప్రయాణం సురక్షితంగా,సుఖవంతంగా ఉంటుందని వివరించారు.టిఎస్ ఆర్టీసీ వారు తమ బస్సులలో 10వ తరగతి వరకు ఆడపిల్లలకు,12 సం,,రాలలోపు మగపిల్లలకు ఉచిత బస్ పాస్ సౌకర్యం, వికలాంగులకు 50% రాయితీ తో కూడిన బస్సు పాస్ లు,నెలవారీ సీజన్ టికెట్లు కూడా ఇస్తున్నామని ఆయన గుర్తు చేసారు.వివాహ శుభకార్యలకు, విహారయాత్రలకు బస్సులను బుక్ చేసుకుంటే 10% రాయితీ కల్పిస్తున్నామని ఈ అవకాశం జూన్ 30 వరకు ఉంటుందని వివరించారు. ప్రజలందరూ



ఆటోలలో ప్రయాణాన్ని వదిలిపెట్టి కేవలం ఆర్టీసి బస్సులలోనే ప్రయాణించాలన్నారు.వృక్షానికి వ్రేళ్లు ఎంత ముఖ్యమో ఆర్టీసీ కి ప్రయాణికులు అంత ముఖ్యమని ఆయన తెలియజేసారు.ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ ఇంచార్జ్ బి వి లు, కే వి రెడ్డి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇల్లు ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలి

## సిపిఎం ఎంఎల్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా



**సత్తుపల్లి, ఏప్రిల్ 20 (మనం న్యూస్)** : సత్తుపల్లి పట్టణ పరిధిలోని స్థానిక సిపి ఐ ఎంఎల్ పార్టీ కార్యాలయం నుండి రింగ్ సెంటర్ మీదుగా స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ వరకు రాష్ట్ర జిల్లా కమిటీ ఆదేశాల మేరకు ప్రజాపంథా కార్యక్రమంలో భాగంగా ఇండ్లు లేని పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఇళ్ల స్థలం ఉన్నవారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 10 లక్షల రూపాయలు ఇంటి నిర్మాణం కొరకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించి, స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముట్టడి చేసి సమస్యలతో కూడిన వినతిపత్రం స్థానిక తాసిల్దార్ వై శ్రీనివాసరావుకు అందజేశారు, ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేసీఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టించి ఇస్తానని గొప్పగా చెప్పాడని, ఆచరణలో డబుల్ బెడ్ రూమ్ లో పరిస్థితి అరచేతుల బెల్లం పెట్టి మోచేతిని నాకమన్న చందంగా తయారైందని అన్నారు. లక్షలాదిమంది ఇళ్ల కోసం వేచి ఉంటే వందలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించారు, అవి కూడా నాసిరకం నిర్మాణాలు పంపకాల అవకతవకలు అధికారులు ప్రజాప్రతినిధులు కాంట్రాక్టర్లు కాసులు కురిపించేదిగా పేదలకు అందని ద్రాక్ష పండులాగా డబల్ బెడ్రూమ్ ఇల్లు పథకం అట్టర్ ఫెయిల్ అయిందని వారు అన్నారు. ప్రస్తుతం గ్రామాలలో పేద రైతులు కూలీలు ఇల్లు నిర్మించుకునే స్థోమత లేక ఒక ఇంట్లో రెండు మూడు కుటుంబాల నివాసం ఉంటున్నాయి. సరైన వసతు లేక పారిశుధ్య సమస్యలతో బాధలు అనుభవిస్తున్నారు పట్టణాలలో చిన్నచితక పనులు చేసుకుంటున్న పేదలు మురికి కోపాలలో చాలీచాలని ఆదాయంతో అద్దెలో చెల్లించలేక ఇరుకు గదులలో ఇద్దరు ముగ్గురు కుటుంబాలు కాపురాలు వెల్లదీస్తున్నారన్నారు.. సత్తుపల్లి మండలంలో నిర్మించిన డబల్ బెడ్ రూములు వర్షాకాల వస్తే మొత్తం తడుస్తున్న పరిస్థితులదనే కరెంటు పోతే వచ్చే ప్రాణాయ పరిస్థితి ఉందని వారు అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇళ్ల స్థలం లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సొంత జాగా ఉన్నవారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పది లక్షల రూపాయలు ఆర్థిక సహకారం అందించి ఇంటి నిర్మాణం కొరకు సహకరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేషన్ షాపుల్లో పంపిణీ చేస్తున్న బియ్యం పంచదార తో పాటు 12 రకాల నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసరమైన వంట గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు గోకినేపల్లి లలిత, గంట శ్రీను భారతి, కార్మిక సంఘాల సమైక్య ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు శరత్, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా మండల కార్యదర్శి తాటి రాజు, నాయకులు కొరస వెంకటేశు, ఒగ్గు నాగిరెడ్డి, కందిమళ్ల ప్రసాదు, నడికుదురు భాస్కర్, అమర్లపూడి కోటమ్మ, పాండ్ల దుర్గ, నెక్కొండ అలివేలు, పుచ్చ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.....

# గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక..

**– లౌకిక వాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ దేశానికే ఆదర్శం**
**– వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా కేసీఆర్, పాలేరులో బిఆర్ఎస్‌ను గెలిపించుకోవాలి**
**– దావత్–ఏ–ఇఫ్తార్‌లో పాల్గొన్న పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి**




**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 20 (మనం న్యూస్)** : పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున పాలేరు నియోజకవర్గ జలగం నగర్ – పొన్నెకల్లు నందు ఏర్పాటు చేసిన దావత్–ఏ–ఇఫ్తార్ విందు లో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గంగా జమునా తెహజీబ్ కు తెలంగాణ ప్రతీక అని, లౌకిక వాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని. విభిన్న మతాలు, భాషలు, రాష్ట్రాల ప్రజలు కలిసి జీవించే తెలంగాణలో గంగా జమునా తెహజీబ్ సంస్కృతి శతాబ్దాలుగా విలసిల్లుతోందని, సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ దేశంలోనే అత్యంత అద్భుతంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. కేసీఆర్ ని మళ్ళీ ముఖ్యమంత్రి గా చేసుకునే బాధ్యత మన పై ఉందని, పాలేరు గడ్డ పై బిఆర్ఎస్ ను వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ ఆచరించారు. అనంతరం విందు భోజనాలు వడ్డించి, వారితో పాటు కలిసి భోజనాలు చేశారు. కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు డైరెక్టర్ గూడ సంజీవరెడ్డి రైతు కన్వీనర్ అక్కినపల్లి వెంకన్న పొన్నెకల్లు సర్పంచ్ సుదర్శన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ హుస్సేన్ షేక్ మున్నా సోనీ ఖాసిం పాషా కలియర్ జర్పుల లక్ష్మణ్ ముస్లిం మత పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

# పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలి : సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ర్యాలీ




**దమ్మపేట, ఏప్రిల్ 20(మనం న్యూస్)** : పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా జిల్లా కార్యవర్గ సభ్యులు అమర్లపూడి రాము డిమాండ్ చేశారు. దమ్ము పేటలో జరిగిన భారీ ర్యాలీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత జాగా లేని వారికి ఇళ్ళ స్థలాలు ఇవ్వాలి, మరియు స్వంత జాగా వున్న వారికి నిర్మాణం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో 5. లక్షల రూపాయలు అంటే 10 లక్షల రూపాయలు ఇవ్వాలని కోరారు. మార్కెట్ యార్డ్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎంఆర్ఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సి పి ఐ యంఎల్ ప్రజాపంథా నాయకురాలు తోడం దుర్గమ్మ ప్రగతిశీల యువజన సంఘం పాల్వంచ డివిజన్ అధ్యక్షులు కాక వెంకటేష్ సిపిఐ ఎంఎల్ ప్రజాపంద మండల నాయకులు తెల్లం నాగేష్ కురసం ముత్యాలరావు బండి ఆదినారాయణ తామ రాముడు వగ్గల ప్రసాద్ కేసరి వెంకటేష్ వాడే జోగారావు తాటి ముత్యాలరావు తాటి సూరమ్మ రాజమ్మ ఇంటికి ఈదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 20 (మనం న్యూస్)** : పాల్వంచ పట్టణ పరిధి లోని కాంట్రాక్టర్స్ కాలనీ లో గల శ్రీ చైతన్య పాఠశాలలో 5 వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ మాట్లాడుతూ విద్యార్థులందరు కష్టపడి చదివి తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని,మంచి విజయాలను సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పట్టాలు మరియు ధృవ పత్రాలను అందచేశారు.విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమములో ప్రిన్సిపాల్ ఇస్మాయిల్,డీన్ నాగేశ్వర రావు గారు,ప్రైమరీ ఇంచార్జ్ వర్ధిని గారు,ప్రీ ప్రమరీ ఇంఛార్జి శిరీష,ఇంచార్జ్ నరేష్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు తల్లి దండ్రులు పాల్గొన్నారు. జరిగినది ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాల చైర్మన్ శ్రీధర్,డైరెక్టర్ శ్రీ విద్య డిజిఎం చేతన్ ఆర్ఐ జయ ప్రకాష్ విద్యార్థులను,పాఠశాల సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రభుత్వ విప్ రేగా పర్యటనను వియవంతం చెయ్యండిః రావుల సోమయ్య



**కరకగూడెం, ఏప్రిల్ 20 (మనం న్యూస్)**: మండల పరిధిలోని రెగళ్ల గ్రామంలో ఈ రోజు ఉదయం 9 గంటలకు రెగళ్ళ గ్రామపంచాయతిలోని నిరుపేద రైతులకు అసైన్డ్ భూములకు ప్రభుత్వ విప్,పినపాక ఎమ్మెల్యే రేగా.కాంతారావు చేతులమీదుగా పట్టాలు పంపిణీ చేస్తున్నట్లు బిఅర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల.సోమయ్య గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రనికి మండలంలోని బిఅర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు.

# ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం



**కరకగూడెం, ఏప్రిల్ 20 (మనం న్యూస్)**: మండల పరిధిలోని తుమ్మలగూడెం గ్రామంలో గురువారం ప్రభుత్వ ఆయుర్వేదిక్ వైద్యశాల డాక్టర్ కుమార స్వామి ఆద్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు.వైద్య శిబిరంలో సుమారు 160 మందిని పరీక్షించి అనంతరం మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ కుమారస్వామి మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యంలో దీర్ఘకాలిక వ్యాధులకు పరిష్కార మార్గాలున్నాయని, ప్రజలందరూ ఆయుర్వేద మందులను విరివిగా వాడాలని కోరారు.కీళ్ళనొప్పులు, గ్యాస్ ట్రబుల్స్, ఇమ్యూనిటీ పెంచెమందులు, జలుబు, దగ్గు, జ్వరం, వైరల్ ఫీవర్స్,నడుంనొప్పి, తలనొప్పి, కీళ్ళవాతము, చర్మవ్యాదులు తదితర వ్యాదులకు మందులు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో ఎమ్ఎన్ఓ శ్రీనివాసరావు,స్థానిక సర్పంచ్,ఆశ వర్కర్లు,తదితరులు పాల్గొన్నారు.

# రాయగూడెంలో రంజాన్ తోఫా అందజేత



**నేలకొండ పల్లి, ఏప్రిల్ 20 (మనం న్యూస్)** : నేలకొండ పల్లి మండలం రాయ గూడెం గ్రామములో ఖమ్మం జిల్లా మైనార్టీ సెల్ కాంగ్రెస్ నాయకులు, షేక్ హుస్సేన్ ఆధ్వర్యంలో, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి డాక్టర్ మద్ది శ్రీనివాస్ రెడ్డి సహకారంతో రాయ గూడెం గ్రామ ముస్లిం సోదరులకు రంజాన్ పండగ సందర్భంగా రంజాన్ తోఫా అందజేసినారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, నేలకొండపల్లి మండల పిఎసిఎస్ మాజీ చైర్మన్ శ్రీ ఆరెకట్ల గురునాథం , కందుల కోటేశ్వరరావు , శ్రీ చిట్టూరి అచ్చయ్య , భైరవుని పల్లి మాజీ సర్పంచ్ శ్రీ తేజావత్ శివాజీ , నాచేపల్లి మాజీ ఎంపీటీసీ శ్రీమక్తాల రామకృష్ణ, నేలకొండపల్లి మండల బీసీ సెల్ అధ్యక్షులు శ్రీ గుడి బోయిన వెంకటేశ్వర్లు , రాయగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బోయిన గురవయ్య , ఎస్సీ నాయకులుసూరేపల్లి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని, చిన్న పెద్ద బీద ధనిక తేడా లేకుండా రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, అల్లా దీవెనలు అందరికీ ఉండాలని అందరూ సుఖసంతోషాలతో వక్తలు కొనియాడినారు. ఈ కార్య క్రమంలో ముస్లిం సోదరులు షేక్ బషీర్, షేక్ మస్తాన్ హోలీ, షేక్ హోలీ, షేక్ లాల్ సాహెబ్, షేక్ జానీ మియా, షేక్ బాషా, మరియు ముస్లిం సోదరీమణులు పాల్గొన్నారు.

# పేద వాళ్ళ కష్టాలు తెలిసిన నాయకుడు కేసీఆర్

- మేం కొట్లాడుకున్న మానుకోట అభివృద్ధికి కొట్లాడుతాం : మంత్రి సత్యవతి రాథోడ్
- ఇంజనీరింగ్ కాలేజీకి త్వరలో శంకుస్థాపన
- మానుకోట కలెక్టరేట్ ఉన్న విధంగా బిజెపి పాలిత రాష్ట్రాల్లో సెక్రటేరియట్ కూడా లేదు : ఎంపి కవిత
- కాంగ్రెస్ అభ్యర్థులు ఎండ్రకిచ్చల్లా కొట్లాడుకుంటున్నారు : శంకర్ నాయక్






**మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :** అన్ని వర్గాల సంక్షేమం కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని రాష్ట్ర గిరిజన, స్త్రీ – శిశు సంక్షేమ శాఖల మంత్రి వర్యులు సత్యవతి రాథోడ్ స్పష్టం చేశారు. 75 ఏండ్లలో జరుగని అభివృద్ధిని తొమ్మిదేండ్లలోనే రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని, ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు చేరుతున్నాయని అన్నారు. మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని ఆర్తిగార్డెన్స్ లో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ.. నిరుపేద, బడుగు, బలహీన వర్గాల కోసం సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని మంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు యావత్ దేవానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని చెప్పారు. సమైక్య పాలనలో తెలంగాణ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు.సీఎం కేసీఆర్ చేపట్టిన చర్యలతో వ్యవసాయం పండుగలా మారిందన్నారు. రైతు బంధు, రైతు బీమాతో పాటు కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆసరా పింఛన్లు వంటి అనేక పథకాలు అమలు చేసి దేశంలోనే గొప్ప వ్యక్తిగా సీఎం కేసీర్ పేరు తెచ్చుకున్నారని పేర్కొన్నారు.బీజేపీ, కాంగ్రెస్ నాయకులు పాదయాత్రల పేరుతో గ్రామాలు తిరిగినా ప్రయోజనం లేదన్నారు. గిరిజన సంక్షేమానికి పెద్దపెద్ద దేశం కేసీఆర్ గిరిజన రిజర్వేషన్ 6 నుండి 10శాతం పెంచారు. గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా చేసి, ఒక్కో నూతన గ్రామపంచాయతీ భవనానికి 20 లక్షల చొప్పున మంజూరు ఇచ్చారు. మారుమూల తండాల్లో ఎక్కడ చూసినా అద్దంలా మెరుస్తున్న సీసీ రోడ్లు కనిపిస్తున్నాయన్నారు. ఇవన్నీ బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులకు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అనేక పథకాలు అమలు చేస్తున్న కేసీఆర్ గారికి ప్రతి ఒక్కరు అండగా నిలవాలని మంత్రి పిలుపునిచ్చారు. మా బలం బలగం మీరే అని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడిన ఎంపీ మా లోతు కవిత. రాహుల్ గాంధీ సభ్యత్వం రద్దుచేస్తే ఇక్కడ కాంగ్రెస్ వాళ్లకు ఊలుకు పలుకు లేదు.మానుకోట కలెక్టరేట్ ఉన్న విధంగా బిజెపి పాలిత రాష్ట్రాల్లో సెక్రటేరియట్ కూడా లేదు మాది చేతల ప్రభుత్వం.అన్నం పెట్టే రైతన్న బాగా ఉండాలని చూసే నాయకుడు, తండాలను గూడాలను పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్దని శంకర్ నాయక్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్, ఎమ్మెల్యే శంకర్ నాయక్, ఎంపీ కవిత, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మెన్ ఫరీద్, కె ఎస్ ఎన్ రెడ్డి, యాళ్ల మురళి ,జడ్పీ చైర్ పర్సన్ ఆంగోతు బిందు స్థానిక కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు,బీఆర్ఎస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# అన్ని పోలీస్ స్టేషన్‌లలో చలి వేంద్రం ఏర్పాటు : ఎస్పి



**మహబూబాబాద్, ఏప్రిల్ 20 (మనం ప్రతినిధి):** వేసవి కాలంలో ప్రజలు తమ సమస్యలు పరిష్కారం కోసం ఎంతో దూరం నుండి పోలీస్ స్టేషన్లకు వస్తూ ఉంటారని వారి దాహార్తిని తీర్చేందుకు మహబూబాబాద్ జిల్లా పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ లలో చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ పేర్కొన్నారు.గురువారంనాడు మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్లో చలి వేద్రంను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వేసవి కాలంలో పిర్యాదు దారులు, ప్రజలు తమ సమస్యలు పరిష్కారం కోసం ఎంతో దూరం నుండి పోలీస్ స్టేషన్ కు వస్తూ ఉంటారని వారి దాహాన్ని తీర్చేందుకు మహబూబాబాద్ జిల్లా పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ లలో చలి వేంద్రలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీస్ సిబ్బంది సైతం తమ వీధులలో ఉన్నపుడు శరీరం డీహైడ్రేషన్ కాకుండా ఉండేందుకు నీరు తాగాలని అన్నారు. వేసవిలో ఆరోగ్యం కాపాడుకోవాలి అంటే శరీరంలో నీటి శాతం బ్యాలన్స్ చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఇంఛార్జి డిఎస్పీ రమణ బాబు, రూరల్ సీఐ రమేష్, ఎస్.ఐ రామ్ చరణ్, ఫిర్యాదుదారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామి పనుల పరిశీలించిన యాకయ్య



**మరిపెడ, ఏప్రిల్ 20 (మనం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం తానంచర్ల గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ అందె యాకయ్య,, సర్పంచ్ దిగజార్ల శ్వేత ముఖేష్ వర్క్ సైట్ లో గురువారం విజిట్ చేశారు. పని ప్రదేశంలో కూలీలతో మమేకమై కాసేపు పని చేసి వారిని ఉత్సాహాన్ని నింపారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశంలోని తెలంగాణకు ఎక్కువ అవార్డులు రావడం గ్రామీణ ఉపాధి పథకం ఎక్కువ పల్లె ప్రగతి ప్రోగ్రామ్స్ ద్వారా పథకాలకు బలం చేకూరిందని, ఇది గౌరవ పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ముఖ్యమంత్రి ఆలోచన విధానంతో పల్లెలు బాగుపడ్డాయన్నారు. అదేవిధంగా 60/ 40 రేషియో లో భాగంగా ఇప్పుడు మెటీరియల్ పేమెంట్లు వస్తున్నాయని, దీంతో ఎక్కువ మంది కూలీలు పనిచేయాలని అనుకుంటున్నారన్నారు. పని ప్రదేశంలో కనీసం నాలుగు గంటలు పని చేసి, ప్రభుత్వం కేటాయించిన రూ.272 రకు కూలి పడే విధంగా కొలతల ప్రకారం పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మౌనిక, ఇన్చార్జి ఫీల్ అసిస్టెంట్ శ్రీకాంత్, సీత వెంకన్న కూలీలు పాల్గొన్నారు.

# మనం మహబూబాబాద్

## స్థలాల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకోవాలి

### – తహసీల్దార్ పిల్లి రాంప్రసాద్



**మరిపెడ, ఏప్రిల్ 20 (మనం న్యూస్):** ప్రభుత్వ భూముల్లో ఇళ్లు కట్టుకున్న ప్రజలు 58, 59జీవోల కింద క్రమబద్ధీకరణ కోసం మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని మరిపెడ తహసీల్దార్ పిల్లి రాంప్రసాద్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. 2020, జూన్ 2వతేదీకి ముందు ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్న వారు మాత్రమే క్రమబద్ధీకరణకు అర్హులని స్పష్టం చేశారు. 125 గజాల లోపు కలిగిన వారు 58జివో కింద, 125గజాలకు ఎక్కువ కలిగిన వారు 59 జివో కింద దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గతంలో తిరసస్కరణకు గురైన వారు కూడా తిరిగి దరఖాస్తు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిదని, ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని సూచించారు. మీసేవాలో దరఖాస్తు చేసుకోవాలనుకునే వారు ఇంటి పన్ను, కరెంటు బిల్లు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పాస్ ఫోటో, ప్రాపర్టీ ఫోటో, మొబైల్ నెంబరు, స్థల హద్దులతో కూడి నక్షల జిరాక్స్ లను దరఖాస్తుకు జత చేయాలని తెలిపారు. ఈ నెల 30వ తేదీ వరకు గడువు ఉందని, వెంటనే దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.

## పోగుళ్లపల్లి పిఎస్‌సియస్ కార్యాలయంపైన విచారణ చేయాలి : తుడుందెబ్బ



**కొత్తగూడ, ఏప్రిల్ 20 (మనం న్యూస్ ):** ఉమ్మడి కొత్తగూడ మండల రైతుల సౌకర్యార్థం గత 60 సంవత్స రాల నుండి సజావుగా కొన సాగిన ప్రాధమిక వ్యవ సాయ కార్యాలయం ఇటీవల మూడు ఏళ్ల నుండి అనేక అవినీతి అక్రమాలకు అడ్డాగా మారడం విచారకరంగా ఉందని తుడుందెబ్బ విచారం వ్యక్తం చేసింది గురువారం రోజున కొత్తగూడ గ్రామపంచాయతి ఆవరణలో తుడుందెబ్బ అత్యవసర సమావేశం లో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలూరి రాజు పాల్గొని మాట్లాడుతూ గత మూడేళ్లుగా పి ఎస్ సి యస్ కు ప్రభుత్వం ద్వారా రైతులకు అందుబాటులో ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పరికరాలు సక్రమంగా అందలేదన్నారు. ఛైర్మెన్ గా కొనసాగుతున్న దేశిడి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యాలయం కు వచ్చే అన్ని రకాల ఎరవులను బ్లాక్ మార్కెట్ కు తర్లించి అమ్ముకున్నాడని ఇందుకు నిదర్శనం నర్సంపేట పట్టణం లో ఎరువుల విక్రయ కేంద్రం ను ఏర్పాటు చేయడమేనని తెలిపారు. వరంగల్ జిల్లా సహకార సంస్థ ద్వారా వచ్చే ఎరవులను తన విక్రయ కేంద్రంలో దిగుమతి చేపించి రైతులకు సబ్సిడీ కి అందించాల్సిన ఎర్వులు ఇంకా ఇతర వ్యవసాయ సౌకర్యలను బ్లాక్ మార్కెట్ లో అమ్మకాలు జర్పి రైతులను మోసం చేశారని, కార్యాలయానికి మంజూరి అవుతున్న నిధులని లెక్క పత్రం లేకుండా దుర్వినియోగం చేశాడని తక్షణమే పోగుళ్లపల్లి పియస్‌సియస్ కార్యాలయం పైన విజిలెన్స్ అధికారుల చేత విచారణ చేపట్టి భాద్యుల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో వజ్జ రవి, సిద్దబోయిన జీవన్ , లక్ష్మి నారాయణ, మునేష్, పవన్, గట్టి సారంగపాని తదితరులు పాల్గొన్నారు.

## 25న బిఆర్‌ఎస్ విస్తృత సమావేశం

### – గంగావత్ లక్ష్మణ్ నాయక్



**గార్ల, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :** 25న జరిగే ఇల్లెందు నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశాన్ని విజయవంతం చేయాలని గార్ల మండల బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్ కోరారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ 25న ఉదయం 10.30 గంటలకు ఇల్లందు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు జరుగు నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశానికి ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖల అధ్యక్ష కార్యదర్శులు ,ముఖ్య కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు అందరూ హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో రైతుబంధు మండల అధ్యక్షుడు పానుగంటి రాధా కృష్ణ, పట్టణ అధ్యక్షులు గాజుల గణేష్, ఎంపిటిసి శీలంశెట్టి రమేష్, మండల ప్రధాన కార్యదర్శి రావుజి, లింగాల ఉమేష్, మందనపు భాస్కరరావు, కోట ఉత్తరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోరాటంతోనే సమస్యల పరిష్కారం



**గార్ల, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :** పోరాటంతోనే ఐకెపి వివోఏ ల సమస్యలు పరిష్కారం అవుతాయని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు, న్యాయవాది జంపాల విశ్వ, టి.ఎస్.టి.టి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇ.లక్షణ్ నాయక్ లు వివోఏ లకు పిలుపునిచ్చారు.గార్ల మండల కేంద్రంలో వివోఏలు సిఐటియు ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో గురువారం వారు తమ పూర్తి మద్దతు ప్రకటించి ప్రసంగించారు. ఏండ్ల తరబడి కనీస వేతనాలకు నోచుకోక, ఉద్యోగ భద్రత లేక వివోఏలు అనేక సమస్యలతో తమ జీవితాలను కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు. కనీస గుర్తింపు కార్డులను సైతం ప్రభుత్వం ఇవ్వకుండా ఉద్దేశపూర్వకంగానే నిర్లక్ష్యపూరితంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. వివోఏలు ఎదుర్కొంటున్న అన్ని రకాల సమస్యలపట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. వివోఏల సమస్యలను పరిష్కరించకపోతే వివోఏలు స్వయం సహాయక మహిళా సంఘాలతో కలుపుకొని తమ పోరాటాన్ని ఉధృతం చేసి రానున్న ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వాన్ని గద్దె దించడం ఖాయమని విశ్వ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వివోఏల సంఘం రాష్ట్ర కార్యదర్శి కందుల శోభారాణి, ఐద్వా సంఘం రాష్ట్ర నాయకురాలు సత్యవతి, ఉమా, సీఐటీయూ మండల కార్యదర్శి కే శ్రీనివాస్, వివోఏ ల గార్ల మండల అధ్యక్ష,కార్యదర్శులు, బోళ్ళ ఉమా, మోడెం వినోద, అనిత, కల్పన, సరిత, శ్రీజ, సునీత, లక్ష్మి, సరోజ, రజిని, స్వప్న, శారద, జ్యోతి, వీరలక్ష్మి, మనోహర్, మాంగ్యా, రమేషు, వెంకటేష్ , సైదులు, రామ, అరుణ, గార్ల మండలంలో మండల స్థాయి సెర్ప్ సిబ్బంది ఏపిఎం సత్యనారాయణ, సీసీలు,లకు పతి, కోటేశ్వరి, భాగ్యమ్మ, ధనలక్ష్మి మరియు ఎమ్మెస్ కంప్యూటర్ ఆపరేటర్ రవి, ఎమ్మెస్ అకౌంటెంట్ శారద, టి.ఎస్.టి.టి.ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాత్సల్య పథకంలో స్పాన్సర్ షిప్ కోసం దరఖాస్తు చేసుకోవాలి

### – సీడీపీఓ శిరీష



**మరిపెడ, ఏప్రిల్ 20 (మనం న్యూస్):** మిషన్ వాత్సల్య పథకం ద్వారా అమలు చేస్తున్న స్పాన్సర్ షిప్ పథకానికి మహబూబాబాద్ జిల్లాలోని అనాధ, పాక్షిక అనాధ, పేదర కం. అనారోగ్యంతో బాధ పడుతున్న బాలలు ఆర్థిక చేయూ తను పొందేందుకు, విద్య, వైద్య, అభివృద్ధి అవసరాల కు దరఖాస్తులు చేసుకోవాలని మరిపెడ సీడీపీఓ శిరీష తెలిపారు. గురువారం ఆమె మా ట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ఆరు సంవత్స రాల పై బడి 18 సంవత్సరాల లోపు బాలలు మాత్రమే ఈ పథకం ద్వారా లబ్ది పొందుటకు అర్హులని అన్నారు. స్పాన్సర్షిప్ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి దరఖాస్తు ఫారం తో పాటు బాలల స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డ్, పాస్ పోర్ట్ సైజ్ శ్రీ ఫోటో, తల్లి/తండ్రి/సంరక్షకుల ఆధార్ కార్డ్, తల్లి/ తండ్రి/తల్లిదండ్రుల మరణ ధ్రువీకరణ పత్రం, కులం, ఆదాయం, నివాసం, బ్యాంక్ ఖాతా మొదలైన వివరాలతో కూడిన దరఖాస్తు ఫారాన్ని స్థానిక అంగన్వాడీ టీచర్ కు అందచేయాలని సీడీపీఓ తెలిపారు. దరఖాస్తు దారుల వార్షిక ఆదాయం గ్రామాలలో 72 వేలు, పట్టణ ప్రాంతాల్లో 96 వేల కు దాటకూడదని అన్నారు. సదరు దరఖాస్తులను స్థానిక అంగన్వాడీ టీచర్, సూపర్వైజర్, సీడీపీఓ లు ధృవీకరించి జిల్లా బాలల పరిరక్షణ విభాగం కార్యాలయంలో అందజేస్తా రని తెలిపారు. సదరు దరఖాస్తులపై జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారులు గ్రామాల్లో క్షేత్ర స్థాయి విచారణ జరిపి పూర్తి వివరాలతో స్పాన్సర్షిప్, ఫోస్టర్ కేర్ అప్రూవల్ కమిటీ ముందు ప్రవేశ పెడతారని, వాటిని కమిటీ పరిశీలించి. అర్హులను ఈ పథకానికి ఎంపిక చేస్తుందని డీడబ్ల్యు ఓ తెలిపారు. ఎంపికైన బాలలకు నెలకు రూ. 4000 చొప్పున అందించడం జరుగుతుందని అన్నారు. పూర్తి వివరాల కొర కు స్థానిక అంగన్వాడీ టీచర్, సూపర్వైజర్, సీడీపీఓ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, జిల్లా సంక్షేమాధికారి కార్యాలయాల్లో సంప్రదించాలని తెలిపారు.

## సామాన్యులకు న్యాయం అందని ద్రాక్షేనా ?

### – మహబూబాబాద్ టౌన్– రజలిపెట్ రోడ్ పనులు మొదలయ్యాయా?

### – వర్తక వ్యాపారాలు ముడుపులు చెల్లించుకున్నారా ??





**మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :** మహబూబాబాద్ టౌన్ సాయిబాబా మందిరం రోడ్ నెహ్రు సెంటర్ నుండి 100 అడుగుల రోడ్ అనుమతులు పొందగా ఆ సెంటర్ లోనే వర్తకులు వారి జాగలు కోల్పోతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే శంకర్ నాయక్ తో మాట్లాడిన తర్వాత సాయిబాబా గుడి వరకు 80 అడుగుల రోడ్ ఆ తర్వాత 100 అడుగుల రోడ్ కు అనుమతులు ఇచ్చారు. కానీ వర్తక వ్యాపారస్తులు తమ వర్తక వ్యాపారనికి 80 అడుగుల రోడ్ వలన తమ షాపులు కోల్పోవలసి వస్తుంది అని వర్తక వ్యాపారాలు సంఘం అదికార యంత్రాంగానికి భారీగా ముడుపులు చెల్లించుకుని 80 అడుగుల రోడ్ ని 66 అడుగుల రోడ్ కు అనుమతులు పొందారని ఇప్పుడు వారే తమకు తామే 66 అడుగులకు సెట్ బ్యాక్ చేసుకుంటున్నారని ప్రజలు బాహాటంగా చర్చించుకుంటున్నారు. వర్ధకులకోసం 66 అడుగులకు మార్పు చేసిన అధికారులు సాయిబాబా గుడి తర్వాత ప్రజల ఇళ్లను మాత్రం ఎలా కుల్చేస్తారు అంటున్నారు రజలిపెట్ రోడ్ ఇండ్లను కోల్పోయిన బాధితులు. గుడి వరకు 66 అడుగుల కే రోడ్డు డిజైన్ చేయించిన అధికారులు ఆ తర్వాత మాత్రం 100 అడుగులకి ఎలా మార్పు చేస్తారని అక్కడి ప్రజలు ప్రశ్నిస్తున్నారు రోడ్ 66 అడుగులకే కుడింపబడుతుందా? భవిష్యత్తులో రోడ్ విస్తరణకు మళ్లీ అధ్యం పడనుందా ??



## కంటివెలుగు అందరూ వినియోగించుకోవాలి....

### – బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి.

**మరిపెడ, ఏప్రిల్ 20 (మనం న్యూస్):** కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని, వైద్య శిబిరాలను అందరూ వినియోగించుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని పురుషోత్తమాయగూడెం గ్రామంలో మండల వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవినాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి చూపు మందగించి ఇబ్బందులు పడుతున్న నిరుపేదల కోసం ప్రభుత్వం ఉచితంగా కంటే వెలుగు వైద్య శిబిరాలను ప్రజల చెంతనే ఏర్పాటు చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజల సంక్షేమం, ఆరోగ్యం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని, దేశంలోనే ఎక్కడాలేని విధంగా కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. మొదటి విడత ఎంతో విజయవంతంగా ముగించుకుని ఎంతో మంది దృష్టిలోపంతో ఉన్న వారికి కళ్లజోడులు అందించానున్నారు. అదే విధంగా రెండో విడత సుమారు వంద రోజుల పాటు ప్రతి గ్రామంలో నిపుణులైన వైద్యులతో కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. ప్రజా సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేస్తున్న కేసీఆర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సతీష్, అఖిల, పిఎంఒ మహేష్, డీఈఓ దివ్య, కార్యదర్శి శ్రీలత, ఏఎన్ఎం రాములమ్మ, శ్రీదేవి, బీఆర్ఎస్ నాయకులు మల్యాల కళాధర్, సుమన్, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్స్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్ట పరిహారం చెల్లింపులో జాప్యం

### బీజేపీ ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు గుగులోత్ రాంబాబు నాయక్



**మహబూబాబాద్ టౌన్ ఏప్రిల్ 20(మనం న్యూస్) :** గత నెలలో కురిసిన అకాల వర్షాలు వడగళ్ల వానలకు పంటలు నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం పరంగా నష్టపరిహారం చెల్లింపులు జాప్యం చోటు చేసుకోవడం విచారకరమని బీజేపీ ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు గుగులోత్ రాంబాబు నాయక్ అన్నారు.. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ స్వయంగా పంట నష్టాన్ని పరిశీలించినప్పటికీ నష్టపరిహారం చెల్లింపు వ్యవహారంలో ప్రభుత్వం ఉదాసీనంగా ఉండటం రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని బహిర్గతం చేస్తుందన్నారు ప్రభుత్వం పరంగా ఎకరానికి రూపాయలు 10 వేల పరిహారం చెల్లించేందుకు పంట నష్టపోయిన రైతుల నుండి వ్యవసాయ శాఖ అధికారులు వివరాలు సేకరించడంతోపాటు వారి పట్టా పాస్ బుక్స్ జిరాక్స్ ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని నెల రోజులు కావస్తున్న వారి ఖాతాల్లో నష్టపరిహారం డబ్బులు జమ కాలేదని ఇప్పటికైనా ఆ దిశగా అధికారులు తమ చర్యలను వేగవంతం చేయాలని బిజెపి ఖీఖీమోర్చా జిల్లా అధ్యక్షులు రాంబాబు కోరారు.

## గుడుంబా స్థావరాలపై దాడి



**కరకగూడెం ఏప్రిల్ 20 (మనం న్యూస్):** కరకగూడెం మండలం రేగుల గ్రామంలో నాటు సారా తయారు చేస్తున్నారని సమాచారంతో ఎక్సైంజ్ శాఖ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు గోగు వెంకన్నను పట్టుకొని అతని తయారుచేసిన నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై జీవన్ రాజు ఎక్సైజ్ శాఖ ఎస్సై రాజేష్ మాట్లాడుతూ గ్రామాలలో నాటు సారా అమ్మిన తయారుచేసిన కఠిన చర్యలు తీసుకుంటామని వారు అన్నారు. గుడుంబా వల్ల పేద కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయని గ్రామాలలో గుడుంబా తయారీ చేస్తే తమకు సమాచారం అందించాలని సమాచారం ఇచ్చిన వారికి బహుమతులు ఇస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశ్నించే వారు జైళ్లలో.... దోపిడీదారులు బిజెపిలో..

## కాంగ్రెస్ వైఫల్యం వల్లనే బిజెపి ఎదుగుదల. దేశ రక్షణ బాధ్యత కమ్యూనిస్టులదే ప్రజాపోరు యాత్రలో మంత్రి అజయ్, కూనంనేని, పోతినేని



**ఖమ్మం, ఏప్రిల్ 20(మనం బ్యూరో)** : ప్రశ్నించే వారు జైళ్లలో మగ్గుతున్నారని చట్టం ముసుగులో హింసాత్మక చర్యలకు గురవుతున్నారని కానీ దోపిడీదారులు మాత్రం బిజెపిలో చేరి నాయకులుగా చెలామణి అవుతున్నారని సిపిఐ, బిఆర్ఎస్, సిపిఎం నాయకులు ఆరోపించారు. వామపక్ష ప్రగతిశీల శక్తులు ముఖ్యంగా బిఆర్ఎస్, సిపిఐ, సిపిఎం సమైక్యంగా పోరాడి ఉమ్మడి జిల్లాలో విజయ దుందుభి మ్రోగించాలని పిలుపునిచ్చారు.సిపిఐ చేపట్టిన ప్రజాపోరుయాత్రలో భాగంగా గురువారం ఖమ్మం నగరంలోని ముస్తఫానగర్లో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఎస్కె జానిమియా అధ్యక్ష తన జరిగిన సభలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ బిజెపిని అడ్డుకోవడమే బిఆర్ఎస్ ఎజెండా అన్నారు. దేశంలో రాష్ట్రంలో బిజెపికి అధికారం దక్కకూడదనే లక్ష్యంతోనే బిఆర్ఎస్ పనిచేస్తుందన్నారు. స్వార్ధం లేని కమ్యూనిస్టులు ప్రజా సమస్యలపై పోరాడుతున్నారని ఇప్పుడు దేశ రక్షణ ప్రధాన సమస్యగా మారడంతో దేశాన్ని రక్షించేందుకు సిఫిఐ ప్రజాపోరు యాత్ర చేపట్టిందని యాత్రకు బిఆర్ఎస్ పూర్తి సంఘీభావాన్ని ప్రకటిస్తుందన్నారు. శత్రువు బలవంతుడైనప్పుడు ఐక్యంగా పోరాడాలని బిఆర్ఎస్, సిపిఐ, సిపిఎంలు ఆ దిశగా పనిచేస్తున్నాయన్నారు. సామూహిక అత్యాచారానికి పాల్పడిన వ్యక్తులను న్యాయస్థానాలు విడుదల చేయడం సుప్రీం కోర్టు గుజరాత్ ప్రభుత్వాన్ని మందలించడాన్ని చూస్తుంటే న్యాయస్థానాలు సైతం ప్రభావితం అవుతున్నాయన్న భావన కలుగుతుందన్నారు. గోద్రా ఘటనలో దోషులుగా ఉన్న వారు ఇప్పుడు నీతి వ్యాఖ్యలు చెబుతున్నారని పువ్వాడ అజయ్ ఆరోపించారు. సిపిఐకి జాతీయ హోదా తొలగింపు వెనక బిజెపి కుట్ర దాగి ఉందని ఆయన ఆరోపించారు. సిబిఐ, ఈడీలు ప్రభుత్వ తొత్తుగా మారాయని దురదృష్టవశాత్తు ఎలక్షన్ కమిషన్ కూడా అదే బాటలో ఉండడం ప్రజాస్వామ్యానికి ప్రమాదమన్నారు. మోదీ అధికారంలోకి రాగానే ధనా ధన్ రూ. 15 లక్షలు వేస్తానని, ధనా ధన్ ఖాతాలు తెరవండి అని చెప్పి ఐదు పైసలు కూడా చెయ్యలేదని ఆయన తెలిపారు. యేటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వకపోగా ప్రభుత్వ పరంగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న సంస్థలను తెగనమ్ముతున్నారని అజయ్ తెలిపారు. అంబానీ లాంటి వ్యక్తుల కారణంగా ఎస్ఐసి, ఎస్ఐ లాంటి సంస్థలు నష్టపోయాయన్నారు. ఖమ్మంజిల్లాలో మూడు పార్టీలు ఐక్యంగా పని చేసి అద్భుతకుమార్ తెలిపారు. విజయాలను సాధించనున్నాయని అజయ్ కాషాయం కప్పుకుంటే పవిత్రులా కూనంనేనివిపక్షాలలో ఉంటే దోషులు, కాషయం కప్పుకుంటే పవిత్రులా అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రశ్నించారు. ఆర్థికంగా అడ్డదారిన ఎదిగిన వారికి బిజెపి కండువాలు కప్పుతుందన్నారు. దోపిడీదారులంతా బిజెపిలో చేరుతున్నారని ఆయన తెలిపారు. దేశానికి బిజెపి క్యాన్సర్ కంటే ప్రమాదముని అందుకే బిజెపి ప్రమాదాన్ని గుర్తించి గ్రామ గ్రామాన ప్రజలను చైతన్యపరుస్తూ సిపిఐ ముందుకు సాగుతుందన్నారు. కమ్యూనిస్టులను విమర్శించే వ్యక్తులు కమ్యూనిస్టుల త్యాగాల గురించి తెలుసుకుంటే మంచిదన్నారు. ఇప్పటి కమ్యూనిస్టులు, అప్పటి కమ్యూనిస్టులకు వారసులేనని ఆ పోరాట పంథానే కొనసాగిస్తున్నారని ఎవరో ఒకరి రాజకీయ అభిప్రాయాలకు అనుగుణంగా కమ్యూనిస్టులు నడుచుకోరని ఈ విషయం తెలుసుకుంటే మంచిదన్నారు. నిన్న, మొన్న తెలియనోళ్లు ఊసరవెల్లిని మించి రంగులు మార్చేవాళ్లు కమ్యూనిస్టులను విమర్శిస్తుంటారని దమ్ముంటే రూపాయి ఖర్చు పెట్టకుండా ఎలక్షన్లో గెలవాలని సాంబశివరావు సవాల్ విసిరారు. ఆర్థిక మాఫియాకు వ్యతిరేకంగా సిపిఐ పోరాడుతుందన్నారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను బిజెపి గౌరవించడం లేదని, మను ధర్మాన్ని ప్రజలపై రుద్దే ప్రయత్నం చేస్తుందన్నారు. గాడ్సేకు గుడి కట్టించిన బిజెపి ఆ పార్టీ ఎంఎలి రామునితో పాటు గాడ్సేను ఊరేగించిన పట్టించుకో లేదని న్యాయస్థానం సైతం స్పందించ లేదని సాంబశివరావు తెలిపారు. భారతదేశంలో ప్రజా అనుకూల చట్టాలన్నికమ్యూనిస్టుల పోరాట ఫలితమే అన్నారు. కమ్యూనిస్టుల ఐక్య పోరాటం మున్ముందు కూడా కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.దేశ రక్షణ బాధ్యత కమ్యూనిస్టులదే పోతినేనిదేశ రక్షణ బాధ్యత కమ్యూనిస్టులదేనని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ తెలిపారు. దేశం విచ్ఛిన్నకర పరిస్థితుల్లో ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో బిజెపిని నిలువరించి దేశాన్ని రక్షించేందుకు కమ్యూనిస్టులు నడుం బిగించారని ఆయన తెలిపారు. బిజెపికి ఒక్కసారి అధికారమిస్తే తెలంగాణలో ఏమి జరుగుతుందో బండి సంజయ్ తెలిపారని రూ.500 కోట్లతో నిర్మించిన సచివాలయాన్ని కూల్చేయడం, మసీదులను కూల్చేయడమేనని ఆయన తెలిపారని విశ్వాసాల పునాదుల పైన మసీదులు నిర్మించబడ్డాయన్న వాస్తవాన్ని బిజెపి జీర్ణించుకోలేకపోతుందన్నారు. మసీదు కూల్చి శివలింగాలు ఉంటే ఉంచుకుని శవాలు ఉంటే ఇచ్చేస్తారని చెబుతున్న బిజెపిని అడ్డుకోవడమే మా ఎజెండా అని పోతినేని స్పష్టం చేశారు. మనదైన పోరాట మార్గంలో ముందుకు సాగుతామని, కమ్యూనిస్టులు ఐక్యంగానే పోరాడతారని ఎన్ కౌంటర్లు, బుల్డోజర్ల ప్రభుత్వానికి తగు సమాధానం చెబుతామని ఆయన తెలిపారు. ఈసభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, కె. గోవిందరావు, ఏపూరి లతాదేవి, జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు, కార్పొరేటర్ వెంకటనారాయణ, నాయకులు ఏనుగు గాంధీ, సాంబశివారెడ్డి, లక్ష్మీ నారాయణ, ఎండి జాకీర్, వీరన్న, సిపిఎం నాయకులు జబ్బార్, మీరా తదితరులు పాల్గొన్నారు.

# ఈ దేశం ఎవడబ్బ సొత్తూ కాదు

**– ప్రజాస్వామిక లౌకిక శక్తులు ఏకం కావాలి – బిజెపిని సాగనంపేందుకే బిఆర్ఎస్‌తో దోస్తీ**

**– ప్రజా పోరు యాత్ర ముగింపు సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని**




**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 20 (మనం ప్రతినిధి)** : దేశ సమగ్రత, సమైఖ్యతకు విఘాతం కలిగించే బిజేపిని గద్దె దింపేందుకు ప్రజా స్వామిక లౌకిక శక్తులు ఏకం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ఈనెల 14వ తేదిన భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని చర్ల మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి నాడు ప్రారంభమైన ప్రజాపోరు యాత్ర భద్రాద్రి కొత్తగూడెం నియోజకవర్గ కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో ముగిసింది. గురువారం ఉదయం రుద్రంపూర్ నుండి బయలు దేరిన ప్రజాపోరుయాత్ర ర్యాలీ రామవరం, విద్యానగర్, బాబూక్యాంపు, పోస్టాఫీస్ సెంటర్, భజనమందిరం, సూపర్ బజార్, గణేష్ టెంపుల్ మీదుగా సాగింది. అనంతరం సూపర్ బజార్ సెంటర్లో ముగింపు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ దేశంలో అధికారం చెలాయిస్తున్న బిజేపి ప్రభుత్వం ప్రజలను నయవంచన చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశభక్తి పేరుతో అధికారంలోకి వచ్చి స్నేహ ప్రీతిని ప్రదర్శిస్తూ అదాని, అంబానీలకు దేశ సంపదను దోచి పెడుతున్నారని మండిపడ్డారు. మతోన్మాదం పేరుతో దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు ఆర్ఎస్ఎస్ అదేశాలను నుసరిస్తూ ప్రజల మధ్య చిచ్చు పెడుతూ, రాముని పేరు జపిస్తూ రాక్షస పాలన సాగుస్తున్నారన్నారు. దేశవ్యాప్తంగా బిజేపికి వ్యతిరేకంగా పనిచేస్తున్న అన్ని శక్తులను కలుపుకుని బిజేపిని గద్దె దించేంత వరకు విశ్రమించేదే లేదన్నారు. ఈ దేశం ఎవడబ్బ సొత్తూ కాదని, భారత రాజ్యాంగాన్ని అందరూ గౌరవించాలని, దేశంలో ధరలు నానాటికీ పైపైకి పోతున్నాయని, వాటిని అదుపుచేయడంలో మోడి ఘోరంగా విఫలమయ్యారన్నారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యవసరాలు కొనే పరిస్థితి లేదని, దీనికి పాలకుల విధానాలే కారణం అన్నారు. కార్మిక చట్టాలను కాలరాసి లేబర్ కోడ్లు మార్చారని, చెమట చుక్కలు చిందించి, నెత్తురు దారపోసి కమ్యూనిస్టులు సాధించిన కార్మిక చట్టాలను బ్రతికించుకుంటామని అన్నారు. కమ్యూనిస్టులు లేరు, వారి పనిపోయిందని అని తప్పుడు ప్రేలాపనలు పేలుతున్న వారికి ఈ ప్రజాపోరు యాత్ర ఓ చెంప పెట్టువంటిదని, అధికారం, పదువులు ఉన్నా లేకున్నా నిత్యం ప్రజాక్షేత్రంలో ఉండేది కమ్యూనిస్టులేనని అన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా మాట్లాడుతూగిరిజన, గిరిజనేతరులకు పోడు పట్టాలివ్వాలని, జిల్లాలో సాగునీటి వనురుల మరింత కల్పించాలని, అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని అన్నారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య మాట్లాడుతూ ఉధ్యమాల పురిటిగట్టుపై అనేక మంది వచ్చిపోతుంటారని, కానీ నిరంతరం ప్రజలతో ఉండేది కమ్యూనిస్టులు మాత్రమే అన్నారు. పోరుయాత్ర ముగింపు సభకు విఘాతం కలిగించినప్పటికీ ప్రజలదీవెనలతో సభ విజయవంతంగా జరిగిందని చెప్పారు. వై.శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు బందెల నర్సయ్య, గుత్తుల సత్యనారాయణ, కల్లూరి వెంకటేశ్వరరావు, మున్నా లక్ష్మి కుమారి, నరాటి ప్రసాద్, దుర్గరాశి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాసరావు, సరెడ్డి పుల్లారెడ్డి, వై.భాస్కర్రావు, దమ్మాలపాటి శేషయ్య, జి.వీరస్వామి, వంగా వెంకట్, భూక్య దస్రు, కంచర్ల జమలయ్య, జి.నగేష్, జక్కుల రాములు, కొమారి హన్మంతరావు, సోందే కుటుంబారావు, భూక్య శ్రీనివాస్, పోలమూరి శ్రీనివాస్, కె.రత్నకుమారి, కమటం చంద్రకళ, ధనలక్ష్మి, యు.హరీష్, ఫహీమ్, నాగుల్ మీరా, పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాచర్ల శ్రీనివాస్, పిడుగు శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, మునిగడప వెంకటేశ్వర్లు, పద్మ, పి.సత్యనారాయణచారి తదితరులు పాల్గొన్నారు.



# కిట్స్ ఇంజనీరింగ్ కాలేజీలో ప్రాంగణ నియామకాలు ...

**ఖమ్మం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 20(మనం న్యూస్)** : స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కాలేజీలో కేరియార్ లాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ వారి ద్వారా చివరి సవత్సర ఇంజనీరింగ్ విద్యార్థులకి ప్రాంగణ నియామకాలు నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ పన్నాల కృష్ణ మూర్తి తెలిపారు. నైపుణ్యం మరియు కోడింగ్ పై అవగాహనా కలిగి ఉండాలని అది ఉద్యోగంలో నైపుణ్యానాని కి దోహద పడుతుంది అని తెలిపారు. తమ దగ్గర చదివే ప్రతి విద్యార్థికి 100% ఉద్యోగాలు కల్పించాలనే కృతనిశ్చయంతో ఉన్నామని అని తెలిపారు. కేరియార్ లాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ హెచ్ ఆర్ వంశీ మాట్లాడుతూ కోర్ కంపెనీలలో ఉద్యగ అవకాశాలు మెండుగా ఉన్నాయి అని తెలిపారు. ఈ ప్రాంగణ నియామకంలో 44 మంది విద్యార్థులు 3లక్షల వార్షికవేతనంతో సెలెక్ట్ అయ్యారు. సెలెక్ట్ అయినా విద్యార్థులకు వెంటనే నియామకా పత్రాలు కూడా అందచేశారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, ప్రాంగణ నియామకాల అధికారులు మరియు కిట్స్ కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.